


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలు, పరిష్కార అవగాహన కలిగి, జర్నలిజం పట్ల ఆసక్తి గల వారు ఈ క్రింది కేంద్రాల్లో "వార్తప్రభ" దినపత్రికకు స్టాఫర్లగా పనిచేయుటకు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత.

✶ ఏలూరు ✶ గుంటూరు ✶ రాజమండ్రి

✶ తిరువూరు ✶ పామర్రు ✶ అవనిగడ్డ ✶ విజయవాడ తూర్పు

ఎడిటర్ : "వార్తప్రభ"

డోర్ నెం. 30-22-3/11, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన కొత్తవంతెన రోడ్డు, సీతారామపురం, విజయవాడ - 520004

సెల్ : 9347993188

సంపుటి : 23 | సంచిక : 122 | ది.18-7-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

## చంద్ర వ్యూహం :
# వైసీపీ రాజ్యసభ ఎంపీలు టీడీపీ గూటిలోకి ?



**విజయవాడ, జూలై 17 (వార్తాప్రభ) :** వైసీపీకి చెందిన రాజ్యసభ ఎంపీలలో కొందరు టీడీపీ వైపు చూస్తున్నారా అంటే జరుగుతున్న ప్రచారం చూస్తే విస్తృతంగా సాగుతోంది. వైసీపీకి చెందిన రాజ్యసభ ఎంపీలలో కొందరు టీడీపీ వైపు చూస్తున్నారా అంటే జరుగుతున్న ప్రచారం చూస్తే విస్తృతంగా సాగుతోంది. బీజేపీకి రాజ్యసభ లో మెజారిటీ లేదు. 11 మంది రాజ్యసభ ఎంపీలతో ఏపీలో రెండవ పార్టీ లేకుండా మొత్తం తానే అయిన వైసీపీని బీజేపీ ఆశ్రయించాల్సి వస్తుంది. అదే కనుక జరిగితే కేంద్ర ప్రభుత్వం వద్ద వైసీపీ విలువ పెరుగుతుంది. ఏపీలో అధికారం లేకపోయినా ఢిల్లీ స్థాయి లో కొంత పట్టు సాధించి ఏపీలో రాజకీయంగా కొంత వరకూ మనుగడ సాగించడానికి అది ఉపయోగపడుతుంది. అయితే ఆ విధంగా చేస్తే ఏపీలో టీడీపీ బీజేపీ ప్లస్ జనసేన కూటమికి వైసీపీ గట్టి ప్రత్యర్థిగా మారుతుంది. దాంతో వైసీపీకి ఎలాంటి చాన్స్ లేకుండా చేయాలంటే ఆ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులను కొంతమందిని లాగేయడమే ఆలోచన టీడీపీకి ఉంది అని అంటున్నారు. అయితే ఇదే విషయం మీద చర్చించేందుకే బాబు ఢిల్లీకి వెళ్తారు అని అంటున్నారు. నిజానికి సడెన్ గా బాబు ఢిల్లీ వెళ్ళడానికి పెద్దగా అధికార అజెండా ఏదీ లేదని అంటున్నారు. చంద్ర బాబు ఢిల్లీ టూర్ మీద ఆ పార్టీ వర్గాలు కూడా మామూలు టూర్ గానే చెబుతున్నారు. ఈ టూర్ లో బాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలుస్తారని తెలుస్తోంది. అలాగే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారా మన్ ని కలుస్తారు అని అంటున్నారు. వీలైతే కొంతమంది కేంద్ర మంత్రులను కలుస్తారు అని అంటున్నారు. అయితే బాబు ఢిల్లీ అజెండా వేరు అని అంటున్నారు. అది పొలిటికల్ అజెండా అని అంటున్నారు. రాజ్యసభలో బీజేపీకి బలం తగ్గడంతో ఆ పార్టీ వైసీపీ వైపు చూస్తోంది. ఆ విధంగా కాకుండా వారిలో కొందరు తమ వైపు ఉన్నారని టీడీపీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని బాబు అమిత్ షాకు చెబుతారు అని అంటున్నారు. ఆ విధంగా వారిని తాము చేర్చుకుంటున్నట్లుగా చెప్పడంతో పాటు రాజ్యసభలో బీజేపీకి ఏ ఇబ్బంది లేకుండా చూస్తామని కూడా వివరిస్తారని అంటున్నారు. ఇదిలా ఉంటే రాజ్యసభలో వైసీపీ ఎంపీలు కొందరు వైసీపీ పట్ల కొంత అసంతృప్తి గా ఉన్నారని అంటున్నారు. వారంతా కూడా వైసీపీకి భవిష్యత్తు ఏ మేరకు ఉంటుందో తెలియక అయోమయంలో ఉంటున్నారు అని అంటున్నారు. ఇంకో వైపు చూస్తే అధికార పార్టీలో చేరితే తమ ప్రయోజనాలు నెరవేరుతాయని వారు భావిస్తున్నారు అని అంటున్నారు. అయితే వారంతా బీజేపీలో చేరితే ఏపీలో పెద్దగా మాట్లాడే అవకాశం ఉండదు. ఏపీ వరకూ చూస్తే టీడీపీలో ఉంటే తమకు అన్ని విధాలుగా బాగుంటుందని తద్వారా వారికి పొలిటికల్ మైలేజ్ ఉంటుందని వారు భావిస్తున్నారు అని అంటున్నారు. ఈ రకంగా టీడీపీలో చేరడానికి ఆసక్తిని చూపిస్తున్న వారిలో విశాఖ జిల్లాకు చెందిన గొల్ల బాబూరావు, అలాగే నెల్లూరుకు చెందిన బీద మస్తాన్ రావు, తెలంగాణకు చెందిన ఆర్ క్రిష్ణయ్య, కడపకు చెందిన మేడ మల్లికార్జున రావు ఉన్నారని అంటున్నారు. ఇక అంబానీ కోటాలో వైసీపీ ద్వారా ఎంపీ అయిన పరిమళ్ నత్వానీ మద్దతు కూడా బీజేపీకి ఉంటుందని అంటున్నారు. అంటే రాజ్యసభలో బీజేపీకి వైసీపీ నుంచి ఐదుగురు ఎంపీల మద్దతు దక్కుతుందని తెలుస్తోంది. ఈ విషయాల మీద మాట్లాడేందుకు బాబు అమిత్ షాను కలుస్తున్నారు అని అంటున్నారు. టీడీపీలోకి వైసీపీ ఎంపీలు వస్తే కనుక అది ఏపీ రాజకీయాల్లో అతి పెద్ద రాజకీయ ప్రకం పనలు పుట్టిస్తుంది అని అంటున్నారు. మరో వైపు చూస్తే ఎమ్మెల్సీలు కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వెళ్తారు అని అంటున్నారు. అలాగే సీనియర్ నేతలు కూడా ఆ వైపుగా చూస్తున్నారు అని చెబుతున్నారు. సో రానున్న రోజులలో ఏమి జరుగుతుందో చూడాల్సిందే.

# నరసాపురం ఎంపీడీఓ అదృశ్యంపై విచారణ చేపట్టండి

- నరసాపురం ఫెర్రీ బకాయిల వివరాలు అందించండి
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) :** నరసాపురం ఎంపీడీఓగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎమ్. వెంకటరమణారావు అదృశ్యం, అందుకు దారి తీసిన పరిస్థితులపై సమగ్ర విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అదృశ్యమైన అధికారి ఆచూకీ కనిపెట్టే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వెంకట రమణారావు రాసిన లేఖ, అందులోని వివరాల గురించి ఆరా తీశారు. నరసాపురం ఫెర్రీ కాంట్రాక్టర్ బకాయిలు అంశాన్ని లేఖలో ప్రస్తావించిన విషయాన్ని అధికారులు ఉప ముఖమంత్రివర్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఫెర్రీ బకాయిల వివరాలు, ఈ విధంగా బకాయిలుపెడుతున్నవారి వివరాలను తక్షణమే అందించాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఒక అధికారి అదృశ్యమయ్యే పరిస్థితికి కారకులైనవారిపై చట్ట ప్రకారం చర్యలకు ఉపక్రమించాలని ఆదేశించారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమ ఆరోగ్య సేవలు

- ఉస్మానియా ఆసుపత్రిలో విజయవంతంగా కాలేయ మార్పిడి చికిత్స
- కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఉస్మానియా ఆస్పత్రి ని తీర్చిదిద్దుతున్నాం
- ఉస్మానియా ఆస్పత్రి వైద్యులను అభినందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



**హైదరాబాద్,జూలై 17 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యుత్తమ ఆరోగ్య సేవలు అందుతున్నాయి. ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో ఇప్పటికే ఎనిమిదిమంది చిన్నారులతో పాటు 30 మందికి కాలేయ మార్పిడి చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశారు. తాజాగా మరో చిన్నారికి కాలేయ మార్పిడి చికిత్స విజయవంతమైంది. ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం కొండవనమాల గ్రామానికి చెందిన మోదుగు గుణశేఖర్, అమల దంపతుల కుమారుడు మాస్టర్ చోహన్ ఆదిత్య (3 సంవత్సరాలు) పుట్టుకతోనే పిత్తాశయ ధమని, కాలేయ సమస్యతో బాధపడుతున్నాడు. చోహన్ ఆదిత్యను పరిశీలించిన ఉస్మానియా వైద్యులు మధుసూదన్ నేతృత్వంలోని సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, కాలేయ మార్పిడి బృందం ఈ నెల మూడో తేదీన ఆదిత్యకు ఉస్మానియా ఆసుపత్రిలో కాలేయ మార్పిడి చికిత్సను విజయవంతంగా పూర్తి చేసింది. చోహన్ ఆదిత్య మాతృమూర్తి అమల కాలేయాన్ని తన కుమారునికి దానం చేయడంతో కొంత భాగాన్ని తీసుకొని బాలునికి అమర్చారు. ప్రస్తుతం తల్లీకుమారుడు క్షేమంగా ఉన్నారు. వారిని మంగళవారం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. ఉస్మానియా ఆస్పత్రిలో కాలేయ మార్పిడిని విజయవంతంగా పూర్తి చేసిన డాక్టర్ల బృందాన్ని రాష్ట్ర వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహ అభినందించారు. ఉస్మానియా ఆసుపత్రికి కార్పొరేట్ ఆసుపత్రి తరహాలో వైద్య సేవలను అందిస్తున్నామన్నారు.

# రూ.300 కోట్లతో స్కిల్ డెవలప్ మెంట్ కేంద్రాలు



**హైదరాబాద్,జూలై 17 (వార్తాప్రభ) :** తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా రూ.300 కోట్ల వ్యయంతో నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ప్రపంచంలోని పది ప్రఖ్యాత యూనివర్సిటీలు ముందుకొచ్చాయని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా 25 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహించే 'ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్(ఐఎస్ ఎఫ్) ', టెక్సస్ కేంద్రంగా ఉన్న 'స్టార్టప్ రన్ వే' సంస్థల ప్రతినిధులతో సెక్రటేరియట్ లోని తన కార్యాలయంలో శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. అంతర్జాతీయంగా స్టార్టప్ లను ప్రోత్సహించే ఈ రెండు సంస్థలకు అమెరికా లోని యూనిర్సిటీ ఆఫ్ టెక్సస్, యూకెలోని లండన్ బిజినెస్ స్కూల్ లాంటి పది ప్రఖ్యాత స్కిల్ యూనివర్సిటీలతో శిక్షణకు సంబంధించిన ఒప్పందాలున్నాయి. సెప్టెంబర్ 26-28 ల మధ్య నగరంలో జరిగే ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ సదస్సు లో ఈ యూనివర్సిటీల ప్రతినిధులు కూడా పాల్గొంటారని శ్రీధర్ బాబు తెలిపారు. ఐఎస్ ఎఫ్ ఛైర్మన్ డా. జె.ఎ.చౌదరి, డైరెక్టర్ శేషాద్రి వంగల ఆధ్వర్యంలో టెక్సస్ రిచర్డ్ సన్ సిటీ, ఫ్రిస్కో సిటీల ప్రతినిధులు తనను కలిసి తెలంగాణాలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ'లో సంయుక్తంగా కార్యకలాపాలు చేపట్టడానికి ఆసక్తి వ్యక్తంచేసారని ఆయన వివరించారు. అమెరికా, బ్రిటన్ కు చెందిన కంపెనీలు ఏఐ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు సంధానకర్తలుగా ఈ ప్రతినిధులు వ్యవహరిస్తారని వెల్లడించారు. తెలంగాణాలోని స్టార్టప్ కంపెనీల ఉత్పత్తులకు అమెరికాలో మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడానికి సహకరిస్తారని అన్నారు. తమ ప్రభుత్వం స్టార్టప్ ఫ్రెండ్లీ వాతావరణాన్ని ఇప్పటికే ఏర్పరిచిందని తెలిపారు. శ్రీధర్ బాబును కలిసిన ప్రతినిధి బృందంలో టెక్సస్ లోని ఫ్రిస్కో నగరం మాజీ మేయర్ మహెర్ మేసో, రిచర్డ్ సన్ సిటీకి చెందిన ప్రతినిధులు క్రిష్ షాక్లెట్, గ్రెగ్ సోవెల్, స్టార్టప్ రన్ వే వ్యవస్థాపకుడు మహేశ్ నంద్యాల, సిఓఓ రవీంద్ర రెడ్డి, చిన్మయ్ దాస్, జ్యోత్స్న కొండపులి, అర్చన చిందం, ఐఎస్ ఎఫ్ తరపున వేణుమాధవ్ గొట్టుపుల్ల తదితరులు పాల్గొన్నారు.

# బాబు మార్కులు నలుగురు మంత్రులకే !



**విజయవాడ, జూలై 17 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇది నాలుగోసారి సీఎం గా పనిచేస్తున్న అనుభవం. ఆయన గతంలో సీఎం అయినపుడు కూడా మంత్రుల పనితీరు మీద తరచూ మధింపు చేసేవారు. మంత్రులకు ర్యాంకులు కూడా ఇచ్చేవారు. ఎప్పటికప్పుడు పని తీరు మెరుగుపరచుకోమని తాను అంతా గమనిస్తూంటాను అని బాబు చెబుతూ వచ్చారు. ఈ ర్యాంకులు ఇవ్వడం వెనక ఉద్దేశ్యం కూడా అదే. ఇక తొలి నెల కాబట్టి అపుడే ర్యాంకులు ఇవ్వడం బాగోదని అంటూనే ముగ్గురు మంత్రుల పనితీరు బాగుందని బాబు మార్కులు వేశారు. ఆ విధంగా బాబు నుంచి మార్కులు కొట్టేసిన మంత్రులు ఎవరు అంటే నారా లోకేష్, నాదెండ్ల మనోహర్, నిమ్మల రామానా యుడు గా చెబుతున్నారు. నారా లోకేష్ మంత్రి అయిన దగ్గర నుంచి తన శాఖలలో ఎప్పటికప్పుడు రివ్యూస్ నిర్వహిస్తూ వస్తున్నారు. అంతే కాదు ఆయన విధానపరమైన నిర్ణయాలను వేగంగా తీసుకుంటున్నారు. ఫైల్స్ క్లియర్ చేస్తూ జోరు పెంచుతున్నారు. అదే సమయంలో ప్రజలను కలుస్తూ వారి సమస్య పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తున్నారు. అలాగే పార్టీ నేతలతో టచ్ లో ఉంటున్నారు. ఇలా మొదటి నెలలోనే బాబు ఆశించిన దాని కన్నా ఎక్కువగానే లోకేష్ కష్టపడ్డారని అంటున్నారు. అదే విధంగా నాదెండ్ల మనోహర్ కూడా మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే శాఖాపరంగా మార్పులు తెచ్చారు. నిత్యావసరాల ధరలు పెరిగిన నేప ధ్యంలో బియ్యం పప్పులను రైతు బజారులలో అమ్మకానికి తక్కువ రేటు కు పెట్టారు. రేషన్ దుకాణాలకు వెళ్ళి తనిఖీలు చేస్తూ అవినీతి అక్ర మాలకు అడ్డు కట్ట వేస్తున్నారు. విధానపరమైన నిర్ణయాలలో చురుకు ప్రదర్శిస్తున్నారు. ఆయన తొలిసారిగా మంత్రి అయినా తన మార్క్ ఉండేలా చూసుకుంటున్నారు. మరో మంత్రి నిమ్మల రామానాయుడు జల వనరుల శాఖలో సమీక్షలు చేస్తూ పట్టుని పెంచుకుంటున్నారు. పట్టిసీ మకు నీళ్ళు అందించే కార్యక్రమాన్ని హైలెట్ గా నిర్వహించారు. దాని వల్ల ప్రభుత్వానికి ఎంతో పేరు వచ్చింది. పోలవరం గురించి జనాలకు రైతులకు అవగాహన అయ్యేలా చెబుతున్నారు. గత ప్రభుత్వం తప్పిదాలను వివరిస్తున్నారు. అలాగే మీడియాకు, ప్రజలకు పార్టీ జనాల కు అందుబాటులో ఉంటున్నారు. ఇలా ఈ ముగ్గురూ మార్కులు బాబు వద్ద కొట్టేశారు అని అంటున్నారు. మిగిలిన వారు శాఖాపరంగా అవగా హన పెంచుకుంటున్నారని వారు బాగా మెరుగుపడాలని బాబు సూచిస్తున్నారు.

# ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో నేడు గృహప్రవేశం చేసిన సీఎం చంద్రబాబు



**ఢిల్లీ,జూలై 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీలో సీఎం అధికారిక నివాసం వన్ జనపథ్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ వాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. అనంతరం వన్ జనపథ్ లో ఎపి భవన్ రెసిడెన్స్ కమిషనర్ లావు అగర్వాల్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు కి కేంద్రంలో మంత్రిత్వ శాఖల పరంగా పెండింగ్ వున్న పనుల వివరాలు తెలియజేసినట్లు ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి సీఎం రమేష్ బాబు, ఎంపి లావు కృష్ణదేవరాయులు, కేంద్రవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, చిత్తూరు ఎంపి డి.ప్రసాద రావులతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# రాతిక్వారీలలో రిగ్ బ్లాస్టింగ్.....!

- భీకరమైన ధ్వనులకు కంపిస్తున్న ఇంటి భవనాలు
- రిగ్ బ్లాస్టింగ్ లకు అనుమతులు లేవు
- తెలిసీ తెలియనట్లు వ్యవహరిస్తున్న మైనింగ్, రెవిన్యూ శాఖ అధికారులు







**విజయవాడ,జూలై 17 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,కంచికచర్ల మండలంలోని దొనబండ, పరిటాల, ఇబ్రహీంపట్నం,జి.కొండూరు మండలా ల్లోని రాతి క్వారీలలో అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నా మైనింగ్ అధికారు లు కానీ, రెవిన్యూ శాఖ అధికారులు గానీ పట్టించుకోవడంలేదు.రాతి క్వారీల లో 150 నుంచి 180 అడుగుల మేర రిగ్ బోర్లు వేసి జిలెటిన్ స్టిక్స్, ఎలక్ట్రికల్ డిటోనేటర్లతో పాటు ఇతర పేలుడు పదార్థాల ను ఉపయోగించి రాతి కొండ ను పేల్చడం వల్ల ఆ భీకరమైన ధ్వనల కుభూమి కంపించి చుట్టుప్రక్కల సుమారు 10 కిలోమీటర్లు పరిధిలో ఉన్న పక్కా గృహాలు, భవనాలపై వత్తిడి పెరగటంతో గోడలు బీటలు వారుతు న్నాయి.కిటికీల తలుపులు శబ్దం చేస్తూ అటూ ఇటూ కొట్టుకుంటున్నాయి. ఒక్కో సారి ఇంటిలో ఉన్నవారు భూ ప్రకంపనా లకు ఉలిక్కి పడుతున్నారు.ముఖ్యంగా రిగ్ బ్లాస్టింగ్ వల్ల భూమి కంపించే ప్రకంపనలకు చిన్నపిల్లలు సైతం హడలిపోతున్నారు.ఇంతజరుగుతున్నా అధికారులకు కనీసం చీమ కుట్టినట్లైనా లేదని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సాయంత్రం 6 గంటలు అవుతుందంటేనే ప్రజలు భయపడుతున్నారు.రాతిక్వారీలలో క్వారీల నిర్వాహకులు ట్రాక్టర్లకు అమర్చిన కంపర్సర్ల తో రిగ్ బోర్లు వేస్తున్నారు. తరవాత అతి శక్తి వంతమైన జిలెటిన్ స్టిక్స్ మందును వాడి బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్నారు.ఈ రిగ్ బోర్లు వేయడం నిబంధనలకు విరుద్ధమని తెలిసినా క్వారీల యజమానులు అవేమి పట్టించుకోకుండా ప్రతిరోజు సాయంత్రం 6 గంటలు దాటిన తరువాత రిగ్ బ్లాస్టింగ్ లు చేస్తున్నారు. దీనివల్ల లక్షలాది రూపాయలతో నిర్మించుకున్న భవనాలు దెబ్బతిని శిథిలావస్థకు చేరుతున్నాయి.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాతి క్వారీలలో అనుమతులు లేకుండా రిగ్ బ్లాస్టింగ్ లకు పాల్పడుతున్న క్వారీ యాజమా న్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇంజనీరంగ్ తొలి విడతలో 1,17,136 సీట్లు భర్తీ

- సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు డాక్టర్ నవ్య
- జులై 19 నుండి ప్రారంభం కానున్న తరగతులు
- మలివిడత కోసం మిగిలి ఉన్న సీట్లు 19,524
- తదుపరి దశలో క్రీడా, ఎన్ సిసి కోటా సీట్ల భర్తీ



**అమరావతి, జూలై 17 (వార్తాప్రభ) :** ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్దేశించిన ఎపిఈఎపిసెట్ 2024 కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా బుధవారం తొలివిడత సీట్ల కేటాయింపును పూర్తి చేసినట్లు సాంకేతిక విద్యా శాఖ సంచాలకురాలు, ప్రవేశాల కన్వీనర్ డాక్టర్ బి నవ్య తెలిపారు. విధ్యార్ధులు జులై 22వ తేదీ లోపు తమకు నిర్దేశించిన కళాశాలల్లో ఆన్ లైన్ రిపోర్టింగ్ తో పాటు, వ్యక్తిగతంగా కళాశాలలో నమోదును పూర్తి చేయవలసి ఉందన్నారు. అయితే జులై 19 నుండే తరగతులు ప్రారంభం అవుతాయని వివరించారు. అర్హత పొందిన 1,86,031 మందిలో తొలి విడత కౌన్సిలింగ్ కోసం 1,28,619 మంది విద్యార్ధులు నమోదు చేసుకోగా, ధృవీకరణ పత్రాల తనిఖీ అనంతరం 1,28,065 మంది అర్హత సాధించారన్నారు. కోర్సుల ఎంపికలను 1,26,608 మంది పూర్తి చేసుకోగా, 44,69,203 ఎంపికలు నమోదు అయ్యాయని కన్వీనర్ పేర్కొన్నారు. కన్వీనర్ కోటా కింద 24 విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలల్లో 6877 సీట్లు ఉండగా, 6189 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. 212 ప్రవేటు కళాశాలల్లో 1,21,951 సీట్లు ఉండగా, 1,03,247 భర్తీ అయ్యాయని, 9 ప్రవేటు విశ్వవిద్యాలయాల్లో 7832 సీట్లు ఉండగా, 7700 సీట్లు భర్తీ చేసామని తెలిపారు. మొత్తంగా 245 కళాశాలల్లో 1,36,660 సీట్లు ఉండగా, 1,17,136 సీట్లు భర్తీ అయ్యాయని, 19,524 సీట్లు మలివిడత కోసం ఉన్నాయని డాక్టర్ నవ్య వివరించారు. ఎన్ సిసి సంచాలకులు, శాఫ్ ఎండి నుండి తుది మెరిట్ జాబితా రానందున క్రీడా కోటా, ఎన్ సిసి కోటా సీట్లను భర్తీ చేయలేదని తదుపరి దశలో వీటిని భర్తీ చేస్తామని కన్వీనర్ స్పష్టం చేసారు.

# భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ డిఆర్ఎం / ఎస్‌సి బర్తేస్ కుమార్ జైన్ పరిశీలన

## కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ఎస్‌కె. ఖాజాబాబా

**భద్రాద్రి కొత్తగూడెం జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** భద్రాచలం రోడ్డు రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను డిఆర్ఎం /ఎస్‌సి బర్తేజ్ కుమార్ జైన్ పరిశీలించారు ఈ సందర్భంగా SCRMU/ BDCR BRANCH సెక్రటరీ, సికింద్రాబాద్ డివిజనల్ ప్రెసిడెంట్ ఎస్ కె. ఖాజాబాబా కార్మికుల సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ రైల్వే నూతన కోటర్స్ ను నిర్మించాలని పాత కోటర్స్ ని ఆధునికరించాలని గతంలో రిఫరల్ ఆస్పత్రులు సింగరేణి, ఆరోగ్య( ఖమ్మం)లో ఉండేవి అని కాలపరిమితి అయిపోయినది అన్నారు కొత్తగూడెంలో ఉన్న ఆసుపత్రులు ఖమ్మం ఆస్పత్రులకు అనుమతులు ఇవ్వాలని కోరమని అన్నారు 3 ఇంజనీరింగ్ కార్మికుల టూల్ బాక్స్ వద్ద రెస్ట్ రూములు నిర్మించాలని బిడిసిఆర్ లో ఉన్న ప్యాసింజర్ క్రూ ని ఇతర డిపోలకి తరలించవద్దుఅని అన్నారు వారు సమస్యలపై సానుకూలంగా స్పందించి వెంటనే రైల్వే కోటర్స్ పర్యవేక్షించి వాటిని వెంటనే ఆధునికరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించటం జరిగిందని అనంతరం అధికారికి సెలవుతో సత్కరించి బొకే ఇచ్చి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు



# ఘనంగా మొహర్రం ఉత్సవాలు..



**జూబ్లీహిల్స్ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జూబ్లీహిల్స్ నియోజకవర్గం పలు డివిజన్లో లో పీర్ల పండుగ బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకి ముఖ్యఅతిథిగా జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ హాజరైనారు. మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మాగంటి మాట్లాడుతూ.. మొహర్రం వేడుకల్లో కులమతాలకు రాజకీయ పార్టీల అతీతంగా ప్రజలు పాల్గొని పీర్ల పండుగ జరుపుకుంటారని అన్నారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన షర్బత్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని షర్బత్ నీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్లు అప్పు ఖాన్, కృష్ణమోహన్, విజయ్ కుమార్, మైనార్టీ ప్రెసిడెంట్ సర్దార్ ఖలీల్, అబ్బు, ఇమ్రాన్, మేరీ, అజయ్, రమేష్, మధు, శ్రీనివాస్, అవినాష్, మరియు బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీచర్స్ క్లబ్ లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

**కోరుట్ల జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**::పట్టణంలోని టీచర్స్ క్లబ్ లో నేడు గురువారం 18 జూలై 2024 తేదీనఉచిత నేత్ర వైద్య శిబిరంనిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కోరుట్ల ఎస్టీవో యూనిట్అధ్యక్షుడు రేగుల భూమానందం, కార్యదర్శి ప్రకాష్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, విశ్రాంత ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ పట్టణానికి చెందిన మే డివిజన్ కంటి ఆసుపత్రి వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడుతున్నదని ఇట్టి శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేసుకునే వారు హెల్త్ కార్డు వెంట తీసుకొనిరావాలని, కంటి పరీక్షల అనంతరం వారికి ఆపరేషన్ అవసరం ఉంటే హైదరాబాద్ తీసుకెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి మళ్ళీ తీసుకు వస్తారని, కావున తేదీ 18 జూలై 2024 నిర్వహిస్తున్న ఉచిత నేత్ర వైద్య శిబిరానికిప్రభుత్వ ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని, అలాగే పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధ్యక్ష ,కార్యదర్శి కోరారు..

# మురికికుంటలో ఈత కొడుతున్న చిన్నారులు

**వరంగల్ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తల్లిదండ్రుల అశ్రద్ధ పలు ప్రమాదాలకు కారణం అవుతుంది. పిల్లలకు కనీస అవగాహన లేకపోవడంతో ఎక్కడపడితే అక్కడ ఆడుకోవడం, ఈతకొట్టడం లాంటివి చేస్తున్నారు. ఇలాంటి ఘటననే వరంగల్లో చోటుచేసుకుంది. వరంగల్ పేరుకవాడ కు చెందిన కొందరు చిన్నారులు బుధవారం సెలవు దినం కావడంతో స్థానికంగా ఉండే చిన్నబ్రిడ్జి పక్కన ఉన్న మురికికుంటలో ఈత కొడుతు కనిపించారు.

# కౌన్సిలర్ల ఇంటి గోడలపై నోటీసులు

**ఆదిలాబాద్ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మున్సిపల్ వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం నేపథ్యంలో మూడు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు.ఇప్పటికే కౌన్సిల్ సభ్యులు చేజారిపోకుండా ఉండేందుకుగాను వారిని శిబిరాలకుతరలించగా.అవిశ్వాసంపై ఎలాగైనా పైచేయి సాధించాలనే ధృడ సంకల్పంతో ఎవరి ప్రయత్నాల్లో వారున్నారు. ఈ నెల 18న బల్దియా కార్యాలయంలో జరగనున్న అవిశ్వాస తీర్మాన సమావేశానికి తప్పకుండా హాజరై మద్దతు తెలపాలని రాజకీయ పార్టీలు తమ కౌన్సిల్ సభ్యులకు విప్‌లు జారీ చేశాయి.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించి పట్టణ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్‌కు ఈ విప్ అధికారం బాధ్యతలను అప్పగించారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించిన కౌన్సిలర్లు బడాల సుజాత, అంబకంటి అశోక్,దర్శనాల లక్ష్మణ్,రేష్మ,విజయ్ నివాస గృహాల వద్దకు ఈ విప్ నోటీసులు అందించేందుకు వెళ్లగా అందుబాటులో లేకపోవడంతో వారి ఇంటిగోడలకు వాటిని అతికించారు.పట్టణంలో మొత్తం 49 వార్డులు ఉండగా బీఆర్ఎస్ నుంచి 24 మంది,బీజేపీ నుంచి 11 మంది,కాంగ్రెస్ నుంచి ఐదుగురు, ఎంఐఎం నుంచి ఐదుగురు, నలుగురు స్వతంత్రులు గెలుపొందారు.అయితే కౌన్సిల్ సభ్యులు పార్టీల మార్పుతో సంఖ్యాబలం తారుమారైపోయింది. బీఆర్ ఎస్ ఇదివరకే విప్ అస్త్రాన్ని ప్రయోగించగా.తాజాగా కాంగ్రెస్ సైతం అదేబాటలో పయనిస్తోంది. విచిత్రమేమిటంటే ప్రస్తుతం అవిశ్వాసం ఎదుర్కొంటున్న మున్సిపల్ జహీర్ రంజాని సైతం ఇటీవల కాంగ్రెస్ గూటికి చేరారు.

# కేటిపిఎస్ స్క్రాప్ తరలింపుపై నిపుణుల కమిటీ విచారణ చేయాలి

- ఎమ్మెల్యే కేటిపిస్ఎస్ ప్లాంట్ ను రెండుసార్లు సందర్శించి ఏం సాధించారు!!??
- కలెక్టర్ చేపడుతానన్న శాఖాపరమైన విచారణ నివేదికను బహిర్గతం చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వార్తా ప్రభా (ప్రతినిధి) పాల్వంచ: కేటీపిఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపులో జరిగిన అవినీతిపై నిపుణుల కమిటీతో విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మొదటి వారంలోనే కేటీపిఎస్ పాత ప్లాంట్ స్క్రాప్ తరలింపుపై ఎన్నో ఆరోపణలు వెల్లువెత్తాయని అన్నారు.టెండర్ల ప్రక్రియలో కూడా అనేక అవకతవకలు జరిగాయని పలు మీడియా ఛానెల్స్,వార్తా పత్రికల కథనాలను ప్రచురించాయని ఈక్రమంలో నిజాలను నిగ్గుతేల్చాలని మొట్టమొదటగా స్పందించింది బహుజన్ సమాజ్ పార్టీ మాత్రమే...దానికి స్పందించిన జెన్కో ఉన్నతాధికారులు విచారణ కమిటీ నియమించారని స్పష్టం చేశారు.అయితే గతంలో ఆరోపణలు వచ్చినప్పుడు స్పందించని స్థానిక శాసనసభ్యులు కూనంనేని స్క్రాప్ 80 శాతం తరలించిన తర్వాత స్పందించడంలో ఉన్న ఆంతర్యమేంటని ప్రశ్నించారు.ఇటీవల కాలంలో రెండుసార్లు కేటీపిఎస్ ను సందర్శించిన స్థానిక ఎమ్మెల్యే ఏం సాధించారని ప్రశ్నించారు?.కనీసం స్క్రాప్ తరలింపు ప్రక్రియను కూడా నిపులుదల చేయలేకపోయారని ఎద్దేవా చేశారు.అదేవిధంగా కూలింగ్ టవర్లు కూల్చివేతకు అనుమతులు మంజూరు చేసే క్రమంలో గత కలెక్టర్ నిబంధనలు తుంగలోతొక్కి పాత డేట్ తో అనుమతులు మంజూరు చేయడం ఏంటని జెన్కో అధికారులను విలేకరుల సమక్షంలో ప్రశ్నించిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎందుకు మౌనంగా వున్నారో తెలపాలన్నారు.అదేరోజు శాఖాపరమైన విచారణ జరుపుతామని చెప్పిన జిల్లా కలెక్టర్ విచారణ ఎంత వరకు వచ్చిందో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.తదుపరి ఆదేశాలు వచ్చే వరకు స్క్రాప్ తరలింపు ప్రక్రియ నిలుపుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే,కలెక్టర్ చెప్పినప్పటికీ స్క్రాప్ ఏవిధంగా తరలిపోతుందని ప్రశ్నించారు.ఇప్పటికైనా జెన్కో ఉన్నతాధికారులు నిబద్ధతతో వ్యవహరించి స్క్రాప్ తరలింపులో జరిగిన అవకతవలపై ఉన్నతస్థాయి అధికారుల నిపుణుల కమిటీతో విచారణ జరిపించి,నిజాలు నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కోళ్ళపూడి ప్రవీణ్ కుమార్,అసెంబ్లీ మహిళ అధ్యక్షురాలు కాటబోయిన వసుంధర,రంజిత్,సరోజ,చరణ్ తదితరులు పాల్గొన్నారు

# డిఎస్‌సి పరీక్ష కేంద్రం వద్ద సెక్షన్ 163 ఆంక్షలు అమలు

## నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు- డిఎస్పీ రెహమాన్



**భద్రాద్రి కొత్తగూడెం జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వేపలగడ్డలోని అబ్దుల్ కలాం ఇంజినీరింగ్ కళాశాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ చట్టం -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఒక్క ప్రకటనలో తెలిపారు.జులై 18 తేది నుండి ప్రతి రోజు రెండు సెషన్‌లలో, ఉదయం 09:00 నుండి 12:00 మధ్యాహ్నం 2:00 పిఎం నుండి 05:00పిఎం వరకు జరగనున్న డిఎస్సి పరీక్ష సందర్భంగా ఉదయం 6:00 గంటల నుంచి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రానికి 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని,ఎలాంటి సభలు,సమావేశాలు,ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు,ధర్నాలు,ప్రచారాలు నిర్వహించరాదని తెలిపారు ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు డిఎస్పీ తెలియజేసారు.పరీక్షా కేంద్రం పరిసర ప్రాంతాలలో పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు సంబంధిత నిఘా ను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఉత్తమ వార్త చిత్రం పోటీల గోడ పత్రికను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం బట్టి



**హైదరాబాద్ ,జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం ఏటా నిర్వహించే రాష్ట్ర వ్యాప్త ఉత్తమ వార్త చిత్రం పోటీల గోడ పత్రికను హైదరాబాద్ లో బుధవారం ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బట్టి మాట్లాడుతూ న్యూస్ ఫోటో కాంటెస్ట్‌లో పాల్గొనడం వలన పత్రిక ఫోటోగ్రాఫర్‌లకు, ముఖ్యంగా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, న్యూస్ ఫోటోగ్రఫీ సంఘంలో గుర్తింపు పొందాలని చూస్తున్న వారికి అనేక ప్రయోజనాలు పొందుతారని తెలిపారు. న్యూస్ ఫోటో పోటీలో పాల్గొనడం అనేది తమ నైపుణ్యాలు, సృజనాత్మకతను మెరుగుపరచడానికి. ఇతర ప్రతిభావంతులైన పత్రిక ఫోటోగ్రాఫర్‌లతో పోటీ పడడం వలన కొత్త టెక్నిక్‌లను ప్రయత్నించడానికి, విభిన్న శైలులతో ప్రయోగాలు చేయడానికి, కొత్త సవాళ్లను స్వీకరించడానికి ప్రేరేపిస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫోటోజర్నలిస్టుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఏటా ఆగష్టు నెలలో గత 30 సంవత్సరాల నుండి ఫోటోజర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్త ఉత్తమ వార్త చిత్రం పోటీలను నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 200 మంది ఫోటోజర్నలిస్టులు ఈ పోటీలలో పాల్గొంటారని, 2024 – 2025 సంవత్సరం ఉత్తమ వార్త చిత్రం పోటీల విజేతలకు ప్రథమ బహుమతి రూ.10.000 , ద్వితీయ బహుమతి రూ.8.000, త్రితీయ బహుమతి రూ. 5.000 లతోపాటు రూ. 2.000, 25 కన్సోలేషన్ బహుమతులు ఉంటాయని, అలాగే వీటితోపాటు సర్టిఫికెట్, మెమెంటో లను కూడా అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల ఫోటోజర్నలిస్టులు పోటీలలో పాల్గొనడానికి మూడు 8 %ఇ% 12 సైజు కలర్ లేదా బ్లాక్ %డ% వైట్ ఫోటోలను టి.ఎస్.పి.జె.ఏ కార్యాలయం, టియుడబ్ల్యూజె బిల్డింగ్, దేశోద్ధారక భవన్, బషీర్ బాగ్, హైదరాబాద్ కు పంపగలరు. ఆఖరు తేదీ ఆగష్టు 10 , 2024 ఈ కార్యక్రమంలో టి.ఎస్.పి.జె.ఏ రాష్ట్ర నేతలు నగర గోపాల్, అలీముద్దీన్, హరి ప్రేమ్, ఆనంద్ ధర్మాన, వి. రజనీకాంత్, సుమన్ రెడ్డి, శివ కుమార్, అశోకుడు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులను గుర్తించిన ముఖ్యమంత్రి కి పాలాభిషేకం



**హుస్నాబాద్ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ అంబేడ్కర్ చౌరస్తాలో గ్రామీణ వైద్యుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు దామోదర రాజనర్సింహ, పోన్నం ప్రభాకర్ చిత్ర పటాలను పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రితం అప్పుడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులను గుర్తించి శిక్షణను ఇవ్వడం జరిగిందన్నారు. తర్వాత అనివార్య కారణాలవల్ల అట్టి ప్రక్రియ ఆగిపోయిందన్నారు. తెలంగాణ వస్తే తమ బ్రతుకులు మారుతాయని తెలంగాణ ఉద్యమంలో కూడా గ్రామీణ వైద్యులు కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు అయిన బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి కూడా ఏ రోజు గ్రామీణ వైద్యులను గుర్తించిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వచ్చిన ఏడు నెలల్లో గ్రామీణ వైద్యులను గుర్తించి తమకు ఎంతో కొంత పారితోషికం ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడడం చాలా సంతోషకరమన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

# ఆస్పత్రిలో ఎల్బీనగర్ ఎమ్మెల్యేకు చికిత్స.. కేటీఆర్ పరామర్శ



**హైదరాబాద్ /ఎల్బీనగర్, జులై 17, (వార్తాప్రభ)**:ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గత 3 రోజుల నుంచి తీవ్ర జ్వరంతో హైదరాబాదులోని ఏఐజి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం ఆస్పత్రికి చేరుకొని ఎంఎల్ఏను పరామర్శించారు. ఆయన ఆరోగ్య స్థితిగతులపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మాజీమంత్రి కేటీఆర్ వెంట ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, బిఆర్ఎస్ లీడర్ జాన్సన్, సుధీర్ రెడ్డి సతీమణి కమలారెడ్డి ఉన్నారు.

# శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి నూతన కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేత



**శేరిలింగంపల్లి,జూలై 17 (వార్తాప్రభ)**: హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీ జయ దుర్గ మైసమ్మ తల్లి నూతన కమిటీ సభ్యులుగా నియమించబడిన కూన సత్యం గౌడ్ (చైర్మన్),గుంజరి సత్యనారాయణ ముదిరాజ్,ఎం.కృష్ణా రెడ్డి,కె.గోపాల కృష్ణ,మాలెంపాటి సురేష్,ఎన్.శ్రీనివాస రెడ్డి,సదా మహేష్,జి.లహరి,బొడ్డ వెంకట మహాలక్ష్మి సభ్యులుగా నూతన కమిటీ నియామకపత్రం అందించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ కార్యక్రమంలో నాయకులు కావూరి ప్రసాద్,కొడాలి రవి,రాజీ రెడ్డి,వెంకటేష్,దగ్గిపాటి, వాసు,రామకోటేశ్వర రావు,శ్రీనివాస్ రావు,రాజేందర్ ప్రసాద్,వెంకట్ రావు,కొఠారి వెంకట్,ఎస్.వి రావు తదితరులు పాల్గొన్నారు..

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక



**కూకట్ పల్లి జులై 16 (వార్తాప్రభ)**:కూకట్ పల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ పరిధిలో 2002 - 2003 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక కార్యక్రమం ఆదివారం మూసాపేటలోని దేవి గ్రాండ్ హోటల్ లో ఘనంగా జరుపుకున్నారు.ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజులలో గత ఆనందాలను నెమరు వేసుకున్నారు.పాఠశాల రోజులలో విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఆ జ్ఞాపకాలను 22 సంవత్సరాల తర్వాత అందరూ కలుసుకొని గత అనుభవాలను నెమరు వేసుకుంటూ ఆత్మీయ కలయిక నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను ఉపాధ్యాయులు విద్యార్థులతో వ్యక్తపరిచారు అనంతరం గురువులను పూర్వ విద్యార్థులు సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయమ్మ, శ్యామల దేవి, స్వర్ణ లీల, వెంకటరెడ్డి, కృష్ణారెడ్డి, రాధా, విజయలక్ష్మి, వినాయకరావు, పద్మావతి,రామలింగం,లేజర్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన నేరెళ్ల శారదా కు శుభాకాంక్షలు

**కామారెడ్డి, జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి నేరెళ్ల శారదా కు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్, కామారెడ్డి డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ ఈ కార్యక్రమంలో ఉన్నారు.

# ఎడిటోరియల్

## లోటస్ పాండ్ కి జగన్ దూరం అందుకేనా ?

జగన్ రాజకీయానికి అచ్చి వచ్చింది లోటస్ పాండ్. జగన్ వైఎస్సార్ మరణానంతరం రాజకీయం నెరిపింది పార్టీ పెట్టి గెలిచింది కాంగ్రెస్ మీద తొడ కొట్టింది ఏపీలో బలమైన నేత ఎదిగింది అన్నీ లోటస్ పాండ్ నుంచే. జగన్ కేరాఫ్ లోటస్ పాండ్ అన్నట్లుగా 2019 దాకా పాలిటిక్స్ సాగింది. ఇక జగన్ 2019 ఎన్నికలకు ముందు గుంటూరు జిల్లా తాడేపల్లిలో ఒక ప్యాలెస్ ని కట్టించుకుని అందులోకి తన మకాం మార్చారు. ఏపీ సీఎం గా అయిదేళ్ల పాటు ఆయన అక్కడే ఉన్నారు. ఆ మధ్యలో ఆయన లోటస్ పాండ్ కి వెళ్ళింది లేదు. అయితే జగన్ సీఎం కాబట్టి ఎవరూ పెద్దగా పట్టించుకున్నది లేదు. జగన్ సైతం ఏపీ గడప దాటిపోకుండా అంతా చేసుకుని వచ్చారు. ఇక జగన్ తాజాగా జరిగిన ఎన్నికల్లో పార్టీ ఓడడంతో మాజీ సీఎం అయ్యారు. జగన్ తిరిగి లోటస్ పాండ్ కే వెళ్తారు అని అంతా అనుకున్నారు. కానీ జగన్ ఓడాక అడుగు పెట్టనిది అక్కడికే. జగన్ హైదరాబాద్ కూడా వెళ్లలేదు. జగన్ ఎన్నికలు ముగిసాక యూకే టూర్ ప్లాన్ చేశారు. అక్కడ నుంచి వచ్చారు. రిజల్ట్స్ తరువాత జగన్ విశ్రాంతి కోసం అని పులివెందుల మీదుగా బెంగళూరు వెళ్లారు. ఇపుడు సెకండ్ టైం ఆయన అక్కడికే వెళ్లారు. జగన్ హైదరాబాద్ వైపు చూడడం లేదు. అంతే కాదు తనకు పొలిటికల్ గా కలసి వచ్చిన లోటస్ పాండ్ ని కూడా కన్నెత్తి చూడడంలేదు. దానికి కారణాలు ఏంటి అని చూస్తే లోటస్ పాండ్ అన్నది వైఎస్సార్ హయాంలో నిర్మించినది అని అంటున్నారు. అది ఉమ్మడి ఆస్తిగా ఉంది. అందుకే అక్కడ షర్మిల ఉంటోంది. ఆమె జగన్ తాడేపల్లి షిఫ్ట్ అయిన దగ్గర నుంచి లోటస్ పాండ్ లో ఉంటోంది. ఆమె తన వైఎస్సార్టీపీ పార్టీని అక్కడే స్థాపించారు. రెండేళ్ల పాటు అక్కడే నడిపారు. ఇక ఆమె తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేసి కాంగ్రెస్ కి ఏపీ ప్రెసిడెంట్ అయ్యారు. ఆమె హైదరాబాద్ లోని లోటస్ పాండ్ నుంచే తన మొత్తం రాజకీయాలను నిర్వహిస్తున్నారు. ఆమె పూర్తిగా లోటస్ పాండ్ ని తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు అని అంటున్నారు. అందుకే జగన్ హైదరాబాద్ కానీ లోటస్ పాండ్ కానీ అసలు ఊసే తలవడం లేదు అని అంటున్నారు. అయితే బెంగళూరులో జగన్ ఏకంగా 27 ఎకరాలలో యెహలంక ప్యాలెస్ ని కట్టుకున్నారు. అది కట్టుకున్న తరువాత జగన్ పట్టుమని పది రోజులు కూడా ఉండలేదని అంటున్నారు. ఆయన ఎంపీ కావడం తండ్రి మరణం తరువాత రాజకీయంగా బిజీ కావడంతో ఎక్కడా గ్యాప్ రాలేదు. చివరికి ఏపీకి మాజీ సీఎం అయ్యాకనే జగన్ కి తీరుబాటు దొరికింది అని అంటున్నారు. అందుకే తాజాగా మరోసారి జగన్ బెంగళూరు వెళ్లారు అని అంటున్నారు. ఇదిలా ఉంటే జగన్ కి లోటస్ పాండ్ అచ్చి వచ్చింది. యెహలంక ప్యాలెస్ రాజకీయంగా కలసి వస్తుందా అన్న చర్చ కూడా ఉంది. అదే సమయంలో జగన్ లోటస్ పాండ్ లో ఇప్పట్లో అడుగు పెట్టరా అన్న చర్చ సైతం నడుస్తోంది. జగన్ ఉంటే తాడేపల్లి లేకపోతే యెహలంక వయా పులివెందుల అన్నట్లుగా 2024 ఎన్నికల తరువాత పాలిటిక్స్ మారింది. మరి లోటస్ పాండ్ లో జగన్ రాజకీయం దూకుడుగా సాగేది. ఎన్నో వ్యూహాలు అక్కడ నుంచే ఆయన రూపకల్పన చేశారు. మరో వైపు చూస్తే ఏపీకి చెందిన నేతలు అంతా హైదరాబాద్ చిరునామాగానే ఉంటున్నారు. ఒక్క జగన్ మాత్రం బెంగళూరు ని రాజకీయ విడిదిగా చేసుకున్నారు. ఆస్తి గొడవల వల్లనే షర్మిలకు జగన్ మధ్య విభేదాలు వచ్చాయని అంటున్నారు. ఇలాంటి సమయంలో షర్మిల ఉంటున్న లోటస్ పాండ్ ఉమ్మడి ఆస్తి అయినా జగన్ ఆ వైపు తొంగి చూడడానికి ఇష్టపడటం లేదని అంటున్నారు. సో లోటస్ పాండ్ జగన్ అని 2019 దాకా ప్రత్యర్ధులు విమర్శలు చేశారు. ఇపుడు యెహలంక ప్యాలెస్ కి ముడిపెడతారేమో చూడాల్సి ఉంది.

## శ్రీ కనకదుర్గమ్మ నిత్యాన్నదాన ట్రస్ట్ కి రూ 1 లక్షా 8 వేలు విరాళం అందజేత



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారం శాస్త్రి నగర్, అధ్యార్, చెన్నైకు చెందిన ఏ ఎం వైద్యనాధన్ దంపతులు రూ. 1,08,000/-లను ఆలయం నందు జరుగు శాశ్వత అన్నదానము నకు విరాళముగా ఆలయ అధికారులును ని కలిసి అందజేశారు. శ్రీ అమ్మవారి దర్శనానంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయుగా, ఆలయ పర్యవేక్షకులు శ్రీ అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాల మరణాలు నివారించవచ్చు

- వాహన చోదకులు అందరూ సుప్రీంకోర్టు మార్గదర్శకాలు తప్పనిసరి గా పాటించాలి
- విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

**విజయవాడ పశ్చిమ జూలై 17.(వార్తా ప్రభ ప్రతినిధి)**హెల్మెట్ ధరించడంతో రోడ్డుప్రమాదాల నుంచి రక్షణ పొందవచ్చని అకాల మృతుల సంఖ్య తగ్గుతుందని వాహనచోదకులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి హితవు పలికారు. నియోజకవర్గంలోని పర్యటన లో భాగంగా బుధవారం భవానిపురం శివాలయం సెంటర్ వద్ద నుంచి స్వాతి సెంటర్ వరకు ఏర్పాటు చేసిన హెల్మెట్ ధరించడం వలన వాహన చోదకులకు ఎటువంటి మేలు జరుగుతుంది అనే విషయాలపై చైతన్య పరిచే కార్యక్రమం చేపట్టి సుజనా చౌదరి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాహన చోదకులు అందరూ హెల్మెట్ ధరించాలని దీంతో ప్రమాదాల బారిన పడినా మృతుల సంఖ్య తగ్గుతుందన్నారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్, కేంద్ర ప్రభుత్వమార్గదర్శకాల ప్రకారం హెల్మెట్ ధరించాలన్నారు.. ఈ ర్యాలీలో వెస్ట్ జోన్ ట్రాఫిక్ ఏసిపి బి జనార్ధనరావు భవానిపురం సిఐ ఉమామహేశ్వరరావు, జనసేన ప్రచార కమిటీ కోఆర్డినేటర్ తిరుపతి సురేష్ ఎన్టీఆర్ జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, బొమ్మసాని సుబ్బారావు, జనసేన 42 వ డివిజన్ అధ్యక్షురాలు తిరుపతి అనూష 49వ డివిజన్ కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ , మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, ట్రాఫిక్ సిబ్బంది,ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొనన్నారు.






## వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కల్లోకూడా మరోసారి సి ఎమ్ కాలేరు

- రాష్ట్ర ప్రజలు ఒళ్ళంతా ఓటమి వాతలు పెట్టిన జగన్మోహన్ రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదు.
- పేర్ని నాని కి శ్వేత పత్రం అంటే ఏంటో తెలుసా..
- ఎప్పుడైనా వైసిపి వాళ్లు శ్వేత పత్రాలు విడుదల చేశారా..
- వైసీపీ నాయకులందరిని తూర్పారబట్టిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగుదేశం ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం విషయంలో వైసీపీ నాయకులు పేర్ని నాని వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న వైసీపీ నాయకులను తూర్పారబట్టారు. బుధవారం ఉదయం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని బుద్దా వెంకన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులపై మాటలయుద్ధంతో చెడుగుడు ఆడారు. చంద్రబాబు పోలవరం వెళ్లడం తప్పా...పోలవరం పూర్తి చేయాలని లక్ష్యంతో చంద్రబాబు పర్యటన చేస్తున్నారు. మీ పరిపాలన ఎలా చేశారో చెప్పాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉంది..వైసిపి వాళ్ళ దొంగతనాలు,దోపిడీ లు ఎక్కడ బయటపడతాయో అని భయపడి ఇప్పుడు ప్రెస్ మీట్ లు పెడుతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు సీఎం అవ్వగానే పెంచిన పింఛన్ ను అందించారు. జగన్ ముఖ్యమంత్రి అవ్వగానే ప్రజావేదిక కూల్చారు. ఇద్దరికీ ఎంత తేడా ఉందో గ్రహించండన్నారు. అసలు రాష్ట్రంలో చెత్త పన్ను అమల్లోకి తెచ్చింది ఎవరు..మీరు ఐదు సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని చెత్త గా మార్చేశారు. మీరు పేర్చిన ఆ చెత్తంతా.....అవినీతి పాలన అంతా చంద్రబాబు నాయుడు క్లీన్ చేస్తున్నారని బుద్దా అన్నారు. ఐదేళ్లు గా వైసీపీ ప్రభుత్వం కూడబెట్టన చెత్త అంతా 35 రోజుల్లోనే ఆ చెత్త అంత క్లీన్ అయిపోతుందా అంటూ బుద్దా ప్రశ్నించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు ఢిల్లీ టూర్లు చేస్తున్నాడు. ఎప్పుడైనా జగన్ ఢిల్లీ వెళ్ళినప్పుడు రాష్ట్ర అభివృద్ధికి పని చేశాడా. దోచుకున్న లక్షల కోట్లతో సోషల్ మీడియాని నడిపిస్తున్నారు. దోచుకున్న డబ్బులతో సోషల్ మీడియా తో కూటమినేతలపై విమర్శలు చేస్తున్నారు. మీకు కనీసం ప్రతిపక్ష హోదా కూడా ప్రజలు ఇవ్వలేదు. ఇప్పటికే ప్రజలు వైసిపి పార్టీని అసహ్యించుకుంటున్నారనే విషయం ఓట్లు ద్వారా ప్రజలు చీ కొట్టిన పచ్చి నిజం వైసీపీ నాయకులు గుర్తుంచుకొని బుద్ధి తెచ్చుకొండని బుద్దా సలహా ఇచ్చారు. ఆ 11 సీట్లు ఎందుకు ఇచ్చామాని ప్రజలు వెనక్కి తిరిగి ఆలోచిస్తున్నారు. పూర్తిగా భూస్థాపితం చేస్తే బాగుండు అనుకుంటున్నారని బుద్దా వెంకన్న ఎద్దేవా చేశారు. పేర్ని నాని బందర్ ను ఏం అభివృద్ధి చేశారు. ఇప్పటివరకు పోర్టు అనేది పూర్తి చేయలేదు. చంద్రబాబు నాయుడు పోర్ట్ నిర్మాణం పూర్తి చేస్తారు. మచిలీపట్నానికి 70,000 కోట్లతో బిపిసిఎల్ రిఫైనరీ తీసుకొస్తున్నామని ఆయన అన్నారు. జగన్మోహన్రెడ్డి అధికారంలోకి రావడం అనేది ఇంకా కలే. చంద్రబాబుకు మరో అవకాశం వచ్చినట్లు,తమకి కూడా అధికారం వస్తుంది అని వైసిపి నేతలు పగటి కలలు కంటున్నారు. చంద్రబాబు రెక్కల కష్టంతో పార్టీని అధికారులకు తీసుకొచ్చారు. చంద్రబాబు నాయుడు ప్రజలు నమ్మారు కాబట్టి అధికారంలోకి వచ్చాము. జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి నమ్మే అవకాశం లేదని బుద్దా అన్నారు. వైసిపి నేతలు కాజేసిన డబ్బు గురించి ప్రజలకు చెప్పడం తప్పా...జగన్ భవంతులు ళ ఉండొచ్చు కానీ, పేదవాళ్లు సొంత నివాసాల్లో ఉండకూడదా .టిడ్కో ఇల్లు ఎందుకు జగన్ పూర్తి చేయలేకపోయాడు. గాలి మాటలు చెప్పడం వైసీపీ నేతలు మనుకోవాలని బుద్దా సలహా ఇచ్చారు. 2024 నుంచీ 2029 కాలంలో రాష్ట్రం అభివృద్ధి లో పరుగులు పెడుతుందన్నారు. అసలు రాష్ట్రంలో ఎన్ని శాఖలు ఉన్నాయో జగన్మోహన్ రెడ్డికి తెలుసా అంటూ హేళన చేస్తూ...ఇప్పటికే ప్రజలు ఓటు రూపంతో వైసీపీ నేతలకు వాతలు పెట్టారు. నిజంగా కొలిమిలో కడ్డీ పెట్టి వాత పెట్టేదాకా తెచ్చుకోవద్దని బుద్దా హెచ్చరించారు.

## సబ్సిడీ రుణ పథకాన్ని పునరుద్ధరించాలి

- ప్రభుత్వ లోనుల దళారులు, దగాకోరులను నియంత్రణ చర్యలు చేపట్టాలి
- భారత ఐక్య యువజన సమాఖ్య(యు వై ఎఫ్ ఐ) డిమాండ్



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సబ్సిడీ ఋణ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరణ చేయాలని భారత ఐక్య యువజన సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు. భారత ఐక్య యువజన సమాఖ్య నగర కన్వీనర్ అనకాపల్లి కనకరాజు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం బుధవారం విజయవాడలో వన్ టౌన్ వించిపేట సంఘం కార్యాలయం నందు నిర్వహించారు. రాష్ట్ర కన్వీనర్ కాసాని గణేష్ బాబు సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని,అలాగే చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గత వైయస్సార్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ,ఉపాధి కల్పించకపోవడంవలనే గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఓడించడం జరిగింది. టిడిపి,బిజెపి,జనసేన కూటమి ప్రభుత్వం కూడా ఇలాగే నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్తులో కూడా ఇలాంటి గుణపాఠాలు తప్పదని హెచ్చరించారు. వ్యవసాయరంగ అనుబంధ పరిశ్రమలు పశువుల పెంపకం, పౌల్ట్రీ, డైరీ, చెరకు చేపలచెరువులు, రొయ్యల చెరువులు, పండ్లతోటలు, పేపర్ మిల్లులలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలని భారత ఐక్య యువజన సమైక్య నాయకులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం సబ్సిడీ రుణ పథకాన్ని కులాల పేరిట కార్పొరేషన్లను విడదీసి ఏ ఒక్కరికి సబ్సిడీ రుణాలు మంజూరు చేయక యువత ఆశలపై నీళ్లు చల్లుతూ నిరుద్యోగ యువతను మోసగించిందన్నారు. నిరుద్యోగ యువతకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించి సంవత్సరానికి 100 యూనిట్లకు తగ్గకుండా ప్రభుత్వం రుణాలను మంజూరు చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 20 కార్పొరేషన్ల ద్వారా రుణాలు యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ సబ్సిడీ రుణ పథకాన్ని గతంలో కొంతమంది అవినీతిపరులైన అధికారులు మరియు చోటామోటా నాయకులు కలసి రుణాలు ఇప్పిస్తామంటూ లబ్దిదారునికి ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలో కొంత సొమ్మును దోచుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం లోన్ల దగా కోరులను నివారించి తగుచర్యలు తీసుకోవాలని, నిరుద్యోగ యువతకు కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని యు వై ఎఫ్ ఐ గా డిమాండ్ చేస్తున్నామన్నారు. అక్టోబర్ 18,19 న విజయవాడ నగరంలో జరిగే యు వై ఎఫ్ ఐ జాతీయ మహాసభలను విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనికోరారు.

## శాకాంబరి అమ్మవారి అలంకారంలో దర్శనమిచ్చిన కామాక్షమ్మ



**సంగం, జూలై 17(వార్తప్రభ)**: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా సంగం లోని శ్రీ కామాక్షీదేవి సమేత సంగమేశ్వర స్వామి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా శాకాంబరి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు కామాక్షమ్మ కి సారె సమర్పణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ముందుగా భక్తులు అమ్మవారికి సమర్పించే సారె తో గ్రామం లో మేళ తాళాలతో, భజన పాటలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఆలయానికి చేరుకుని అమ్మవారికి సారె ను సమర్పించారు. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన గంగాధర రావు!!!



**మచిలీపట్నం జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణా జిల్లా నూతన ఎస్పీగా బుధవారం ఆర్ గంగాధరరావు బాధ్యతలు స్వీకరించారు. అద్నాన్ నయీం అస్మి కృష్ణా జిల్లా ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. సాధారణ బదిలీలు లో భాగంగా భీమవరం జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో ఆర్.గంగాధరరావు నూతన ఎస్పీ గా నియమింపబడ్డారు. పదవి బాధ్యతలు స్వీకరించిన జిల్లా ఎస్పీ కు ముందుగా సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్పీ ని అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటేశ్వరరావు , ఏ ఆర్ అడిషనల్ ఎస్ పి ఎస్.వి.డి.ప్రసాద్ , డిఎస్పీలు, పోలీస్ అధికారులు, ఇతర సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఎంతో ప్రఖ్యాత చరిత్ర కలిగిన కృష్ణాజిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని, ప్రజా సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలను అనుసరించి విధి నిర్వహణ కనపరుస్తానని, ప్రత్యేకంగా మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. జిల్లాను నేర రహితం గా తీర్చి దిద్దేందుకు సిబ్బందిని ఎల్లవేళలా అప్రమత్తం చేస్తూ, సిబ్బంది సమస్యల పరిష్కారం లో ఎల్లవేళలా ముందు ఉంటానని, 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తానన్నారు. చిన్నారులు, వృద్ధులకు, మహిళలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు.

## దళిత గిరిజన కాలనీలో బిజెపి పర్యటన

- ఆ కాలనీలో ప్రధాన సమస్య త్రాగునీటి సమస్యే
- సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తాం...
- బిజెపి మండల అధ్యక్షులు కల్లూరు చెంచుల్ రెడ్డి



**అనుమసముద్రంపేట జులై 17 (వార్తాప్రభ)** మండలంలోని గుడిపాడు పంచాయతీలో దళిత గిరిజన కాలనీలల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు అయిన ఉజ్వల ఉచిత గ్యాస్ ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు లేని అర్హులైన పేద ప్రజలను గుర్తించి లబ్ది చేకూర్చే విధంగా కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్ పేట మండల బీజేపీ నాయకులు ఆ కాలనీల్లో ప్రధాన నీటి ఎద్దడి సమస్యను గుర్తించినారు. కాలనీ వాసుల ప్రధాన సమస్య తాగునీటి సమస్య. దాదాపు 2 కిలోమీటర్లు నడక ద్వార వెళ్ళి వాగులో చలమలు లోడి తాగునీరు తెచ్చుకోవడం చాలా ఇబ్బందిగా ఉందని వారు పేర్కొన్నారు. ఫ్లోరైడ్ కారణంగా ఇబ్బందులు పడుతున్న పేద ప్రజల సమస్య తీర్చే విధంగా అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెంచులు రెడ్డి ఉపాధ్యక్షులు సిరిగిరి మహేష్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నీలం వీరబ్రంహం యువజనమోర్చా అధ్యక్షులు జాజుల సురేష్ యాదవ్ మైనార్టీ అధ్యక్షులు సయ్యద్ మస్తాన్ వలి మరియు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నా పేద ప్రజలకు పథకాలు అందడం లేదని అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ది చేకూర్చడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.



## జగన్మాతకు శ్రీ దుర్గమ్మకు సారె సమర్పించిన ఎంపి సతీమణి కేశినేని జానకి లక్ష్మి



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆషాడ మాసాన్ని పురస్కరించుకుని తొలి ఏకాదశి పండుగ సందర్భంగా శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై జగన్మాత దుర్గమ్మకు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మి బుధవారం సంప్రదాయ పద్ధతిలో సారెను సమర్పించారు. స్పృహప్తి చారిటబుల్ ట్రస్ట్ మహిళల బృందంతో కలిసి పసుపు, కుంకుమ, పూలు, పండ్లు, పట్టు వస్త్రాలు, మిఠాయిలు, చలిమిడి తీసుకువచ్చారు. వీరికి ఆలయ మర్యాదలతో ఈవో కె.ఎస్.రామారవు, ఎ.ఈ.వో సుధారాణి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం చేయించారు. కేశినేని జానకి లక్ష్మి అమ్మవారికి పూలజడ సమర్పించటంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేశినేని జానకి లక్ష్మి ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనాలు అందుకున్నారు. ఆ తర్వాత ఆరోవ అంతస్తులోని మల్లికార్జున మహా మండపంలో సారెను మూల విరాట్‌కు చూపించి, అర్చకులకు అందజేశారు. పూజానంతరం తనతో వచ్చిన మహిళా భక్తులకి కేశినేని జానకి లక్ష్మి చలిమిడి ప్రసాదంగా అందజేశారు. అమ్మవారికి తెచ్చిన చీరను కేశినేని జానకి లక్ష్మి చీరల కౌంటరులో ఇవ్వగా..ఎ.ఈ.వో సుధారాణి క్యూఆర్ కోడ్ రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి, ఎమ్.వి.సుధాకర్, స్పృహప్తి చారిటబుల్ ట్రస్ట్ మహిళా సభ్యులు లక్ష్మి ప్రసన్న, భారతి, కె.పద్మ, ఆర్.రాధ, ఎ.అశ్విని, ఆర్.వాణి, యు.శ్రీకీర్తి తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై కిక్కిరిసిన భక్తులు



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపై బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా అమ్మవారి, స్వామి వారి దర్శనార్ధం విశేషముగా విచ్చేసిన భక్తుల రద్దీ, మరియు ఆషాడ మాసం సందర్భంగా అమ్మవారికి పవిత్ర సారె సమర్పించుటకు విచ్చేయు భక్తుల రద్దీ పెరిగింది .భక్తులు రద్దీ దృష్ట్యా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ ఈవో కె ఎస్ రామారావు పర్యవేక్షించారు. ఉదయం నుండి అమ్మవారికి సారె సమర్పించుటకు పలు భక్త బృందాలతో ఇంద్రకీలాద్రి కిక్కిరిసి పోయింది. నిత్య ఆర్జిత సేవలైన శ్రీ స్వామి వారి అభిషేకం, శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్షకుంకుమార్చన, శ్రీచక్రనవావరణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం మరియు ఇతర సేవల యందు విశేషముగా పాల్గొని, శ్రీ అమ్మవారిని స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ ని దర్శించుకున్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాసరెడ్డి



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రిపైబుధవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్రీనివాస రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి శ్రీ అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా వీరికి ఆలయ ఈవో కె.ఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేద ఆశీర్వచనము చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదములు, చిత్రపటం అందజేశారు.

# బ్యాంకుల సిబ్బంది ఖాతాదారుల ఆధారాభిమానాలు పొందాలి

■ ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులకు రుణాలు మంజూరు చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
■ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన బ్యాంకు అధికారులకు పిలుపు

**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు రుణాల మంజూరు లో బ్యాంకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తద్వారా ఖాతాదారుల ఆదరాభిమానాలు పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన బ్యాంకు అధికారులకు పిలుపునిచ్చారు. నగరంలోని పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యాధరపురం, ఆర్టీసీ వర్క్ షాప్ రోడ్డులో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాంకు బ్రాంచిని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి సృజన జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగంలో ని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మన జిల్లాలో 73 బ్రాంచ్ లు, విజయవాడ నగరంలో 40 బ్రాంచ్ శాఖల ద్వారా ఖాతాదారులకు సేవలను అందిస్తుందన్నారు. ఖాతాదారులకు నమ్మకం కలిగిస్తూ స్నేహపూర్వకమైన వాతావరణంలో సేవలందించినప్పుడే బ్యాంకింగ్ రంగంలో పోటీతత్వాన్ని ఎదుర్కోగలుగుతామన్నారు. ఖాతాదారులకు నమ్మకమైన సేవలందించినప్పుడే వారు బ్యాంకులకు చేరువ అవుతారన్నారు. విజయవాడ నగరం వ్యాపార రంగానికి కీలమైనదన్నారు. ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఉన్నాయని అన్నారు. పరిశ్రమలు స్థాపించడానికి ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు, రైతులకు అవసరమైన పంట రుణాలను సకాలంలో అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిదారులకు రుణాలు అందించడంలోను, ముద్ర రుణాలను మంజూరు చేయడంలో బ్యాంక్ అధికారులు ముందుకు రావాలన్నారు. ఔత్సాహికవంతులైన యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి రుణాలను మంజూరు చేసిన్నట్లయితే వ్యాపారాన్ని మరింత విస్తృత పరిచి ఖాతాదారుల మన్ననలను పొందగలుగుతారని కలెక్టర్ సృజన అన్నారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి. సంపత్ కుమార్ మాట్లాడుతూ బ్యాంకులు ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చెయ్యాలని, డిపాజిట్ల కోసం జన్ ధన్ ఖాతాలని మరింత పెంపొందించు కావాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ హెడ్ భాస్కర రావు మాట్లాడుతూ సమాజంలోని బడుగు వర్గాల ఆర్థిక అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. తమ బ్యాంకు ద్వారా వ్యవసాయ దారులకు పారిశ్రామిక వేత్తలతో పాటు విదేశీ విద్యను అభ్యసించే విద్యార్థులకు రుణాలను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.




ఖాతాదారుల అభిమానాన్ని పొందడమే ప్రధాన ఎజెండాగా తమ బ్యాంకు అధికారులు సేవలందిస్తారన్నారు. స్వయం సహాయ సంఘాలకు గృహ నిర్మాణాల లబ్దిదారులకు, వ్యవసాయ, విద్య రుణాలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యాధర పురానికి చెందిన నాగ సునీతకు ఏడు లక్షల కార్ లోన్ అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ జోనల్ హెడ్ సీవీయన్ భాస్కర రావు, రీజనల్ హెడ్ ముమ్వల శ్రీధర్, డిప్యూటీ రీజనల్ హెడ్స్ హరీష్ బేతా, ఐఎస్ఎస్ మూర్తి, ఇతర బ్యాంక్ అధికారులు, సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

## భవానిపురం రైతు బజార్ రోడ్డుకి స్వాతి రోడ్డుకి మధ్యలో లింకు కలపండి

■ స్థల యజమానులతో మాట్లాడిన స్థానిక శాసనసభ్యులు సుజనా చౌదరి, ■ సుజనా చౌదరి చొరవతో ఎన్నో ఏళ్ళు ఎదురు చూపుకు త్వరలో ఈ మార్గానికి మోక్షం



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్నో ఏళ్ళు గా స్థానికులు, రైతు బజారుల్లో వ్యాపారులు ఎదురు చూస్తున్న రైతు బజార్ రాజమార్గం సమస్య ఓ కొలిక్కి రానుంది. ఇన్నాళ్లు స్వాతి రోడ్డు కి రైతు బజార్ రోడ్డు కి అధికారిక దారి లేదు ప్రస్తుతం నడుస్తున్న దారి భాగం ఓ ప్రైవేటు వ్యక్తికి సంబంధించినదే ఐతే గతంలో స్థల యజమాని ఆ దారిని కొంతకాలం మూసేశారు. కాలక్రమంలో ఆ దారి ని స్థల యజమాని మానవీయ కోణంలో వదిలేశారు. ఐతే ఈ దారి శాస్వితం ప్రతిపాదనతో మున్సిపల్ కార్పోరేషన్ కి అప్పగించాల్సి ఉంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42 వ, డివిజను మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య ఆధ్వర్యంలో బుధవారం స్థల యజమానులతో చర్చించిన సృజనా చౌదరి , త్వరలోనే పనులూ మొదలుపెట్టి ఇస్తామని కార్పొరేషన్ అధికారుల ద్వారా తెలియజేశారు, టిడిఆర్ బాండ్స్ జారీ ద్వారా స్థల యజమానులకు న్యాయం చేసి రోడ్ నిర్మిస్తామని సుజన చౌదరి తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, రామోహన్ అపార్ట్మెంట్ నివాసితులు, బోయపాటి శ్రీను, కాకర్ల వెంగయ్య , కనకారావు రైతు బజార్ వాసులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు అధికారిక గృహప్రవేశం-పర్యటన విజయవంతం

■ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం ఢిల్లీలో సీఎం అధికారిక నివాసం వన్ జనపథ్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి గృహప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పాల్గొన్నారు. అనంతరం వన్ జనపథ్ లో ఎపి భవన్ రెసిడెన్స్ కమిషనర్ లావు అగర్వాల్ తన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎం చంద్రబాబు నాయుడు కి కేంద్రంలో మంత్రిత్వ శాఖల పరంగా పెండింగ్ వున్న పనుల వివరాలు తెలియజేసినట్లు ఎంపి కేశినేని శివనాథ్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి సీఎం రమేష్ బాబు, ఎంపి లావు కృష్ణదేవరాయులు, కేంద్రవిమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, చిత్తూరు ఎంపి డి.ప్రసాద రావులతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

## శ్రీమన్నారాయణ కి అష్టోత్తర శతకలశ అభిషేకం



**కోడూరు, జులై 17 (వార్తా ప్రభ)** :కోడూరు మండల పరిధిలోని ఉల్లిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీమన్నారాయణ స్వామి వారి ఆలయం నందు తొలి ఏకాదశి సందర్భంగా స్వామి వారి మూల మూర్తులకు అష్టోత్తర శత కలశ స్నపన తిరుమంజన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం ముందుగా విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించారు. ఆలయం వద్ద ఏర్పాట్లను శ్రీ అష్టాక్షరి సంపత్ కుమార్ రామానుజ జీయర్ స్వామిజీ పర్యవేక్షించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. –

## మొరాయించిన ఆర్టీసీ బస్సు!!!




**మచిలీపట్నం జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం బుధవారం ఇటీవల కాలంలో ఆర్టీసీ బస్సులు మొరాయించదాంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. బందరు బైపాస్ రోడ్ లో మచిలీపట్నం నుంచి అవనిగడ్డ కు వెళ్లే బస్సు మధ్యాహ్నం సమయంలో మొరాయించి ఆగిపోయింది. బస్సులోని ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహిళలు, వృద్ధులు బస్సు సాంకేతికత లోపంతో చెడిపోవడం వల్ల తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గంటల కొద్దీ రోడ్డు పక్కన పడిగాపులు పడ్డారు. ఆర్టీసీ డిపోకు ఫోన్ చేసిన ఎటువంటి స్పందన రావటం లేదని అన్నారు. అధికారులు స్పందించి మొరాయించిన బస్సులు స్థానంలో ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## సుబ్బరామయ్య స్కూల్ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చెయ్యాలి

■ అధికారులకు ఆదేశాలు ఇచ్చిన పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోనివిద్యాధరపురంలో పర్యటించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి నత్త నడకతో సాగుతున్న దలవాయ సుబ్బరామయ్య స్కూల్ నిర్మాణ పనులు పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలంటే దలవాయి సుబ్బరామయ్య స్కూల్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలు ఇచ్చారు. 39 డివిజన్లో విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్ లో దళవాయి సుబ్బరామయ్య స్కూల్ గత వైకాపా ప్రభుత్వం , నాడు ..నేడు పథకంలో భాగంగా నిర్లక్ష్యానికి గురి అయ్యి నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని 39 డివిజన్ తెలుగుదేశం నాయకుడు కె శివ శర్మఎమ్మెల్యేకు వివరించారు. అంతా విన్న ఆయన జోనల్ కమిషనర్ కీర్తనకు ఇందుకు సంబంధించిన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. స్థానికులకు మెరుగైన మౌలిక వసతులు అందించాలని అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ పర్యటనలో తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు రేగల్ల లక్ష్మణరావు, మాజీ కార్పొరేటర్ కరిముల్లా, కొల్లి శారద పితాని పద్మ, జనసేన నాయకులు ఏలూరు శరత్, తిరుపతి సురేష్, భాజపా నాయకులు పచ్చిపులుసు శివప్రసాద్, ఎన్డీఏ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను అధికారులు చిత్తశుద్ధితో పరిష్కరించాలి

అధికారులకు ఆదేశాలు ఇచ్చిన విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 42, 43 డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే సుజనా చౌదరి



**విజయవాడ పశ్చిమ, జులై 17.(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి పేర్కొన్నారు. తమ ప్రాంతంలో కుక్కల బెడద తీవ్రంగా ఉందని 42 డివిజన్ వాసులు విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కు విన్నవించారు. బుధవారం 42 , 43 డివిజన్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ ప్రాంతంలోని నెలకొన్న సమస్యలు విన్నవించారు. 42వ డివిజన్ హె చ్ బి కాలనీ అప్నా బజార్ వద్ద స్థానికులు కుక్కల బెడద విపరీతంగా వుందని రైతు బజార్ వద్ద రోడ్డు సరిగా లేక రైతు బజార్ కి వెళ్లే స్థానికులు ఇబ్బంది పడుతున్నామనిఎమ్మెల్యేకు తెలియజేశారు. ఇక్కడ రోడ్డు నిర్మించాలని ఎమ్మెల్యేకి స్థానికులు వినతిపత్రం అందజేశారు .43వ డివిజన్ రెడ్డి కాలనిలో వాటర్ ట్యాంక్ వద్ద గల కార్పొరేషన్ ఖాళీ స్థలంలో కమ్యూనిటీ హాల్ , హాస్పిటల్ నిర్మించాలని, రెడ్డి కాలని రోడ్ నిర్మించాలి స్థానికులు విజ్ఞప్తి చేశారు. పర్యటనలో భాజపా నేతలు అడ్డూరి శ్రీరామ్ , పైలాసోమినాయుడు ,ఎన్డీఏ నాయకులు దాడి జగన్, జనసేన నాయకులు తిరుపతి సురేష్ అనూష, జోనల్ కమిషనర్ కీర్తన కార్పొరేషన్ , రెవెన్యూ అధికారులు ఎన్డీఏ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ



**తొర్రూర్ జులై 17 (వార్తా ప్రభ)**మండల వ్యాప్తంగా ఘనంగా మొహరం పండుగను ముస్లిం సోదరులు నిర్వహించడం జరిగింది. బుధవారం పట్టణ కేంద్రంలోనీ స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం పక్కన ఉన్నటువంటి పీరిల దేవాలయంలో మరియు మండలంలోని గుర్తురు గ్రామంలోనీ స్థానిక పీర్ల దేవాలయంలో పీరీలను ఘనంగా ముస్తాబు చేసి డప్పు సప్పులతో పురవీధులలో పీరిలను ఊరేగింపు నిర్వహిస్తూ ఘనంగా మొరం పండుగను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మహమ్మద్ షబ్బీర్ అలీ, మహమ్మద్ జలీల్, మహమ్మద్ అమీర్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ హిందూ ముస్లింల ఐక్యతకు పీర్ల పండగ చిహ్నమని తెలుపుతూ ఇరు తెలుగు రాష్ట్రాలతో పాట ప్రపంచం మొత్తం మొహరం పండుగను ఘనంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొంటూ ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం ముస్లింలకు మొహరం పండుగ నుండే నూతన సంవత్సరం మొదలవుతుందని నెల వంక కనిపించిన రోజు నుండి పది రోజుల వరకు మొహరం పండుగను నిర్వహించడం జరుగుతుందని ఇందులో భాగంగానే పిరిలను ముస్తాబు చేసి పట్టణ కేంద్రంలోని పురవీధులల్లో డప్పు చప్పులతో ఊరేగింపు చేస్తూ హిందూ,ముస్లిం సోదరులు కలిసిమెలిసి ఈ పండుగను ఘనంగా నిర్వహించడం జరుగుతుందనీ ఊరేగింపు చేస్తున్న సమయంలో గత సంవత్సరంలో భక్తులు తాము కోరుకున్న కోరికలు నెరవేరినందుకు పిరిలకు దట్టీలు, కొబ్బరి కుడకలు, పూలమాలలు వేసి తమ మొక్కుల్ని తీర్చుకుంటారని పదవరోజు రాత్రి 11-30 ప్రాంతంలో మొహరం పండుగను ముగింపు చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొహరం పండుగను గుర్తించి ప్రభుత్వం నుండి నిధులను కేటాయించి ముస్లిం సోదరులను ఆదుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. గుర్తురు గ్రామంలో మొహరం సందర్భంగా స్థానికులు వేసిన వేషధారణ పలువురు చూపరులకు ఆనందాన్ని ఇచ్చింది. ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఇస్లాం స్వామి గౌడ్ సింగారం రాజు సింగర్ కిరణ్ పంజాల రాజు జంపాల సందీప్ పూస ఐలయ్య పెండోట కిషన్ మహమ్మద్ రియాజ్ ముత్యం రాజు ఎండి. యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన భాస్కరరావు కి ఎమ్మెల్యే ఘన నివాళి



**కోడూరు, జులై 17( వార్త ప్రభ):**కోడూరు మండలం హంసలదీవి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బోయిన భాస్కర రావు(84) అకస్మాత్తుగా గుండెపోటుతో సోమవారం రాత్రి మృతిచెందారు. మంగళవారం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బద్ద ప్రసాద్ భాస్కర్ రావు భౌతిక దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. వీరి వెంట కోడూరు మండల టిడిపి, జనసేన నాయకులు ఉన్నారు.

## విద్యాధరపురం లోఎండి పోయిన చెట్టు తొలగింపు




**విజయవాడ పశ్చిమ, జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తమ ప్రాంతంలో చెట్టు ఎండి పోయి స్థానికులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి కార్యాలయం దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే కార్యాలయ ప్రతినిధులు 39వ డివిజన్ బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ రవ్వ వారి వీధి లో ఎండిన చెట్టును తొలగించాలని పార్క్ ఇన్స్పెక్టర్ అధికారులు కు తగు సూచనలు ఇవ్వటం వెంటనే స్పందించి ఆ ఎండిపోయిన చెట్టును సిబ్బంది తొలగించడం జరిగింది. స్థానికులు తమ సమస్య పరిష్కరించినందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## త్యాగానికి ప్రతిరూపం మొహర్రం

■ వాజిత్ ఖాన్ ఎండి మహమూద్



**విజయవాడ పశ్చిమ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ముస్లిం సోదరులు పాటించే మొహర్రం.. త్యాగానికి, ధర్మ పరిరక్షణకు ప్రతీక అని వాజిద్ ఖాన్ ఎండి మహమూద్ అన్నారు. ఆ సందర్భంగా పంజా సెంటర్ లో బుధవారం షర్బత్ మరియు రొట్టెలు పంపిణీ చేశారు. మహ్మద్ ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ బలిదానానికి మొహర్రం ప్రతీక అని పేర్కొన్నారు. ఇస్లామిక్ క్యాలెండర్లో మొదటి నెల కూడా మొహర్రం అని చెప్పారు. ఈ పవిత్ర సంతాప దినాలు రాష్ట్రంలో మత సామరస్యానికి, సమైక్యతకు ప్రతిబింబంలా నిలుస్తాయని తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిమ్స్ మత పెద్దలు పాల్గొన్నారు.

## విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా కళ్లజోళ్ల పంపిణీ



**విజయవాడ పశ్చిమ, జూలై 17: (వార్తా ప్రభ ప్రతినిధి)**మొహరం పండుగ సందర్భంగా విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా కళ్ళజోళ్ళను అందజేసినట్లు అబ్దుల్ కలాం విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ అధ్యక్షులు ఎండి ఆయూబ్ ఖాన్ చెప్పారు. బుధవారం సాయంత్రం వన్ టౌన్ లోని రాయల్ ఆర్టికల్స్ ప్రాంగణంలో 100 మంది విభిన్న ప్రతిభావంతులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయుబ్ ఖాన్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి తమ సంఘం తరపున కృషి చేస్తున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ జిల్లాలో దాదాపు 15 వేల మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారని చెప్పారు. కంటి చూపు దెబ్బతిన్న నిరుపేదలు డబ్బులేక కంటి పరీక్షలు చేయించుకోలేక అలాగే కళ్ళజోళ్ళు వేయించుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న దాన్ని గమనించి తమ వంతు సహాయ సహకారాలను అందజేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ రావెళ్ళ రాజ్ కుమార్ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు, నిరుపేదలకు అబ్దుల్ కలాం అసోసియేషన్ తరపున అందజేస్తున్న సేవలను ప్రశంసించారు. తమ వంతు సహకారం అందజేస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో షఫీ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు నుంచి రేషన్ లో కందిపప్పు, చక్కెర

**విజయవాడ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రేషన్ కార్డుదారులకు ఉచిత



బియ్యంతోపాటు ఆగస్టు నుంచి సబ్సిడీపై చక్కెర, కందిపప్పును కూడా పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాయితీపై రూ. 67కే కిలో కందిపప్పు లభించనుంది. అలాగే అరకిలో చొప్పున చక్కెరను కూడా పంపిణీ చేయనున్నారు. దీంతో ఆగస్టు నుంచి అక్టోబరు వరకు సరిపోయేలా కందిపప్పు, పంచదార,గోధుమపిండి సరఫరా కోసం సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ కాంట్రాక్టర్ల నుంచి ఇప్పటికే టెండర్లు ఆహ్వానించింది.

# ఢిల్లీలో కేదార్‌నాథ్ ఆలయ నిర్మాణం.. సరికాదంటూ సాధువులు భక్తుల ఆగ్రహం..





చార్ ధామ్, 12 జ్యోతిర్లింగ క్షేత్రాల్లో ఒకటైన కేదార్‌నాథ్ ధామ్ హిందువులకు ఆధ్యాత్మిక కేంద్రం. కేదార్నాథ్ ను తమ జీవితంలో ఒక్కసారైనా దర్శించుకోవాలని ప్రతి హిందువు కోరుకుంటారు. అయితే ఇప్పుడు కేదార్‌నాథ్ ఆలయం లాంటి మరొక ఆలయం నిర్మాణం జరుపుకోనుంది. ఈ క్షేత్రం దేశ రాజధాని ఢిల్లీలోని బురారీలో ఉంది. ఇప్పుడు ఢిల్లీలో కూడా కేదార్‌నాథ్ ఆలయాన్ని నిర్మిస్తున్నారు. అయితే ఈ ఆలయ నిర్మాణంపై ఉత్తరాఖండ్ యాత్రికుల పూజారులు, సాధువులు విపరీతమైన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇప్పుడు ఈ ఆలయ నిర్మాణ వ్యవహారం ఇప్పుడు హిందువుల సంప్రదాయాలు, విశ్వాసాలను దాటి రాజకీయాల రూపం తీసుకుంది. ఢిల్లీలోని బురారీ ప్రాంతంలో నిర్మిస్తున్న కేదార్‌నాథ్ ఆలయ ట్రస్ట్ పేరు.. శ్రీ కేదార్‌నాథ్ ధామ్ ట్రస్ట్ బురారీ. ఇంకా షాకింగ్ విషయం ఏంటంటే ఈ ఆలయానికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కొన్ని రోజుల క్రితం శంకుస్థాపన చేశారు. హిందువుల సంప్రదాయాలను తారుమారు చేస్తున్నారని ఆరోపిస్తున్న సాధువులు: ఇప్పుడు బాబా కేదార్‌నాథ్ పేరుతో నిర్మిస్తున్న మరో ఆలయంతో హిందువుల సంప్రదాయాలను తుంగలో తొక్కుతున్నారని ఉత్తరాఖండ్ యాత్రికులు, సాధువులు అభివర్ణిస్తున్నారు. ఇలా చేస్తే సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. అయితే శ్రీ బద్రీనాథ్ కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఈ మొత్తం వివాదానికి దూరంగా ఉంది. ఈ విషయంపై పుష్కర్ సింగ్ మాట్లాడుతూ ఢిల్లీలోని కేదార్‌నాథ్ ఆలయంతో తనకు గానీ, రాష్ట్ర ప్రభుత్వానికి గానీ ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. ఢిల్లీలో నిర్మిస్తున్న ఆలయం కేదార్‌నాథ్ ఆలయానికి ప్రతిరూపం మాత్రమే అని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి వాదించారు. ఉత్తరాఖండ్‌లో ఉన్న కేదార్‌నాథ్ ధామ్ మాత్రమే నిజమైన నివాసం అని చెప్పారు. ఢిల్లీలో ఈ ఆలయాన్ని సిద్ధం చేస్తున్న శ్రీ కేదార్‌నాథ్ ధామ్ ట్రస్ట్ ఈ విషయంపై మాట్లాడుతూ.. బురారీలో కేదార్‌నాథ్ ఆలయాన్ని మాత్రమే నిర్మిస్తున్నామని ఇది ధామ్ క్షేత్రం కాదని చెప్పారు. ఈ ఆలయ నిర్మాణంపై ప్రతి ఒక్కరికీ సొంత వాదనలు వినిపిస్తున్నారు. అయితే ఇపుడు డిల్లీలో నిర్మిస్తున్న కేదార్‌నాథ్ ఆలయంపై సర్వత్రా అంటే చార్ ధామ్ భక్తుల నుంచి కేదార్ లోయ వరకు..ప్రజలలో విపరీతమైన కోపం వ్యక్తం చేస్తున్నారు. హిందువుల విశ్వాసంతో ఆడుకుంటున్నారని ఆరోపణలు : బాబా కేదార్‌నాథ్ పేరుతో మరో ఆలయాన్ని నిర్మించడం హిందువుల విశ్వాసంతో ఆడుకుంటున్నారని సాధువులు అంటున్నారు. హిందూ సంప్రదాయాలను కాలరాసే ప్రయత్నాలు జరుగుతున్నాయని, వీటిని సహించేది లేదని కేదార్‌నాథ్ ధామ్ యాత్రికుడు సంతోష్ త్రివేది అన్నారు. అదే సమయంలో శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మన్ అజేంద్ర అజయ్ ఢిల్లీలో నిర్మిస్తున్న ఆలయానికి తమ ట్రస్ట్ కు ఎటువంటి సంబంధం లేదని అన్నారు. ఢిల్లీ నుంచి ఉత్తరాఖండ్ వరకు వివాదం నెలకొన్న ఈ కేదార్‌నాథ్ ఆలయం బురారీలోని హిరానాకిలో ఉంది. దీనిని 'శ్రీ కేదార్‌నాథ్ ధామ్ ట్రస్ట్, బురారీ, దీని వ్యవస్థాపకుడు సురేంద్ర రౌతేలా నిర్మిస్తున్నారు.ఢిల్లీలోని దాదాపు మూడు ఎకరాల స్థలంలో కేదార్‌నాథ్ ఆలయాన్ని నిర్మించనున్నట్లు ప్రకటించారు.ఈ ఆలయ భూమి పూజ కూడా జూలై 10న అంటే 5 రోజుల క్రితం జరిగింది.దీనికి ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి స్వయంగా శంకుస్థాపన చేశారు. కేదార్‌నాథ్ ధామ్ తలుపులు 6 నెలల పాటు మూసి ఉంటాయని ఆలయాన్ని సిద్ధం చేసే శ్రీ కేదార్‌నాథ్ ధామ్ ట్రస్ట్, బురారీ వాదన. అందుకే ఆ 6 నెలల్లో బాబా కేదార్‌నాథ్ దర్శనం చేసుకునే అవకాశం భక్తులకు లభిస్తుంది. ఆర్గనైజింగ్ కమిటీ ఆహ్వాన పత్రం ఇవ్వడంతో వ్యవహారం ఊపందుకుంది. విరాళం కోసం క్యూఆర్ కోడ్ కూడా ఇందులో ఇన్‌స్టాల్ చేయబడింది. ఈ కోడ్‌పై విరాళాన్ని పంపిన తర్వాత ఖాతా కేదార్‌నాథ్ ధామ్ పేరుతో కనిపిస్తుంది. అందులో శివుడు, కేదార్‌నాథ్ ఆలయ చిత్రాలు ఉన్నాయి. దిగువన సురేంద్ర రౌతేలా చిత్రం కూడా ఉంది. ఢిల్లీ కేదార్‌నాథ్ ధామ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మరియు జాతీయ అధ్యక్షుడు పేరు QR కోడ్‌లో కనిపిస్తుంది. దిగువ కుడివైపున ఈ ఆహ్వాన కార్డ్‌లో QR కోడ్ కూడా ఉంది. ఎవరైనా ఆలయ నిర్మాణానికి విరాళం ఇవ్వాలనుకుంటే ఈ QR కోడ్ ద్వారా డబ్బు పంపవచ్చు. ఈ QR కోడ్‌ని స్కాన్ చేస్తే, కేదార్‌నాథ్ ధామ్ పేరుతో ఒక ఖాతా కనిపిస్తుంది.

## శ్రీక్షేత్రంలో మరో రహస్య గది.. రాజులు సమర్పించిన విలువైన సంపద నిక్షిప్తం..

భారత దేశం ఆధ్యాత్మికతకు నెలవు. అనేక పురాతన ఆలయాలు, ప్రసిద్ధి క్షేత్రాలు ఉన్నాయి. నేటికీ సైన్ చేధించని మిస్టరీలను దాచుకున్న ఆలయాల గురించి తరచుగా వింటూనే ఉన్నాం. ఇక హిందూ దేవాలయాలు వాటి సంపద గురించి తరచుగా వార్తలు వినిపిస్తూ ఉంటాయి. ప్రముఖ దేవాలయాలలోని విలువైన సంపదను దోచుకుని వెళ్ళడానికి అనేక మంది రాజులు విదేశీయులు అలయపై దండయాత్ర చేసినట్లు చరిత్ర పేర్కొంది. తిరుమల తిరపతి వెంకన్న, కేరళ అనంత పద్మనాభ స్వామీ,. పూరీ జగన్నాథుడు, సోమనాథ ఆలయం ఇలా అనేక ఆలయాలు విలువైన సంపదతో అత్యంత ధనిక ఆలయాలుగా ప్రపంచ ఖ్యాతిగాంచాయి. ఇప్పటికే అనంత పద్మనాభ స్వామి ఏడవ నేలమాళిగ రహస్యం అపరిష్కృతంగా మిలిగిపోయింది. ఇక తాజాగా పూరీ జగన్నాథుడు సంపాదను లెక్కించే పనిని అధికారులు చేపట్టారు. ఇప్పటికే శ్రీ క్షేత్ర రత్న భాండాగారంలో మూడవ రత్న భాండాగారం తలపులు తెరచిన సంగతి తెలిసిందే. అయితే జగన్నాథుడు బహుదా యాత్రతో పాటు ఏకాదశి, ద్వాదశి రోజున జరగనున్న ఉత్సవాలను పురస్కరించి రత్న భాండాగారాల సంపద లెక్కింపుని అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. అయితే ఈ శ్రీ క్షేత్రంలో రత్న భాండాగారం అడుగున ఒక రహస్య గది ఉందని.. దీనిలో అపార సంపద ఉందని కొంతమంది చరిత్రకారులు చెబుతున్నారు. వివరాల్లోకి వెళ్తే.. రత్న భాండాగారం దిగువన రహస్య గది ఉందని.. ఈ గదిలో అంతులేని విలువైన సంపద దాచినట్లు కొందరు చరిత్రకారులు చెబుతున్నారు. ఈ రహస్య గదిలోకి వెళ్ళడానికి ఒక సొరంగ మార్గం కూడా ఉందని అంటున్నారు. ఎన్నికల హామీలో ఇచ్చినట్లు రత్న భాండాగారం తెరచి సంపద లెక్కింపు చేపట్టిన నేపథ్యంలో బీజేపీ ప్రభుత్వం ఈ రహస్య గదిని గుర్తించే విధంగా ప్రయత్నాలు చేయాలనీ సూచిస్తున్నారు. జగన్నాథుడు సంపదపై కన్నేసిన అలనాటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ రహస్య గదిని వెళ్ళడానికి ప్రయత్నాలు చేసిందని అంటున్నారు. 902లో బ్రిటిష్ వారి పాలనలో ఈ సొరంగ మార్గాన్ని కనిపెట్టేందుకు తీవ్ర ప్రయత్నం చేసి.. చివరకు విఫలమైనట్లు గుర్తు చేస్తున్నారు చరిత్ర కారులు. జగన్నాథుడు విలువైన సంపద విషయంపై ప్రముఖ చరిత్రకారుడు నరేంద్రకుమార్ మిశ్ర మాట్లాడుతూ.. పూరీని పాలించిన రాజు కపిలేంద్రదేవ్ తూర్పు, దక్షిణ రాష్ట్రాలను జయించిన సమయంలో లెక్క లేనంత సంపదను తీసుకుని వచ్చి జగన్నాథునికి భక్తీ శ్రద్ధలతో సమర్పించినట్లు చరిత్రలో ఉందన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతోనే నేరాల నియంత్రణ

## - ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ




**ఇబ్రహీంపట్నం, జూలై 17 (వార్తా ప్రభ ప్రతినిధి):** - నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం అవసరమని ఇబ్రహీంపట్నం సీఐ ఎం.సత్యనారాయణ అన్నారు. ఇబ్రహీంపట్నం సెక్యూరిటీ కాలనీలో నేరాల నియంత్రణలో పోలీసుల పాత్ర - ప్రజల భాగస్వామ్యం అంశంపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నేరాలు జరగకుండా ఉండేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుమానితులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఇళ్లకు తాళాలు వేసి గ్రామాంతరం వెళ్లేటప్పుడు పక్కింటి వారికి చెప్పాలన్నారు. మహిళలు, బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, తాళాలు వేసి ఉన్న ఇళ్లల్లో చోరీలు, మోసపూరిత ఆర్థిక నేరాలు, సైబర్ నేరాల నియంత్రణ, గంజాయి, ఇతర మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను అరికట్టడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సెక్యూరిటీ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# కోడూరు పిహెచ్సిని అవనిగడ్డ ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ...

## పాముకాటు, కుక్క కాటు వ్యాక్సిన్ల పై ఆరా..



**కోడూరు, జులై 17( వార్తా ప్రభ) :** సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. మంగళవారం కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఎమ్మెల్యే తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీహెచ్సీ నందు పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయో లేదో అని పరిశీలించారు.అతిసారా , డెంగ్యూ వంటి కేసులు కోడూరు పిహెచ్సి నందు నమోదు ఏమైనా ఉన్నాయాఅని వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కోడూరు పిహెచ్సి నందు పాము కాటుకు, కుక్క కాటుకు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయని మండల ప్రజలు ఈ విషయాన్ని గమనించి పాము కాటుకు గురైన వెంటనే పీహెచ్సీ వద్దకు వచ్చి వైద్య సేవలు పొందాలని కోరారు.ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మురుగునీటి నిల్వ ఉండకుండా తగు జాగ్రత్తలు పాటించి, కాచి చల్లార్చిన నీటిని త్రాగుతూ పలు జాగ్రత్తలు పాటించాలని కోరారు.పిహెచ్సి నందు వైద్య సదుపాయాలన్నీ అందుబాటులో ఉండటంతో సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు బండే శ్రీనివాసరావు, బచ్చు వెంకటేష్, పిల్లి మల్లికార్జునరావు, గోగినేని సోమశేఖర రావు, ముద్దినేని చంద్రరావు, మేడా శివాజీ, బండే వెంకటేశ్వరరావు స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# సింహగిరి ప్రదక్షిణ... భూ ఫల ప్రదక్షిణతో సమానం.

- సింహం ఆకారంలో ఉన్న సింహగిరి అత్యంత మహిమాన్వితం
- సింహగిరిపై తొలి ఏకాదశి పూజలు

**సింహాచలం. జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**సింహం ఆకారంలో ఉన్న సింహగిరి చుట్టూ ప్రదక్షిణ చేస్తే భూమండలం చుట్టూ ప్రదక్షిణ చేసినంత పుణ్యం కలుగుతుందని ఆలయ చరిత్ర చెబుతుందని సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు అన్నారు..తొలి ఏకాదశి సందర్భంగా బుధవారం శ్రీను బాబు ఆ సిరి లొలికించే సింహాద్రి నాథుడు ని దర్శించుకొని





ప్రత్యేక పూజలు నిర్వహించారు... నిత్య కళ్యాణ ములో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సింహగిరిప్రదక్షిణ చేస్తే భక్తుల సర్వ పాపాలు హరించుకుపోయి వారికి సుఖసంతోషాలు, భోగభాగ్యాలు కలుగుతాయన్నది అప్పన్న భక్తుల అపార నమ్మకమన్నారు.. ఈ నేపథ్యంలోనే ఈ నెల 20న శనివారం సింహగిరి ప్రదక్షిణ ఉత్సవము అత్యంత వైభవంగా జరగనుందన్నారు . ఆరోజు సాయంత్రం నాలుగు గంటలకు కొండ దిగని తొలిపావంచ వద్ద అప్పన్న పుష్పరథం బయలు దేరుతుందని చెప్పారు.భక్తులంతా కొండ దిగువన తొలిపావంచ వద్ద కొబ్బరికాయ కొట్టి కాలినడకన తమ గిరి ప్రదక్షిణ ప్రారంబిస్తారన్నారు. అక్కడ నుంచి పాత అడవివరం ముడసర్లోవ, హనుమంతువాక జంక్షన్, పాత వెంకోజీ పాలెం చేరుకొని అక్కడ సాగర తీరంలో పుణ్య స్నానాలు ఆచరిస్తారన్నారు.. అనంతరం అప్పు ఘర్,ఇసుకతోట, సీతమ్మధార, మాధవధార గోపాలపట్నం మీదుగా తిరిగి సింహాచలం తొలిపావంచవద్దకు చేరుకొని కొబ్బరికాయలు కొట్టి తమ దీక్షలను పూర్తి చేస్తారన్నారు. అనంతరం సిరిలొలికించే సింహాద్రినాథుడు ను భక్తులు దర్శించుకోవడం జరుగుతుందన్నారు.ఇక ఆషాడ పౌర్ణమి సందర్భంగా ఆఖరి విడత చందన సమర్పణ ఈనెల 21న జరగనుండడంతో భారీగా భక్తులు తరలిరానున్నారన్నారు...ఇందుకు సంబంధించి ఆలయ వర్గాలు, జిల్లా అధికార యంత్రాంగం చేస్తున్న ఏర్పాట్లు ఎంతో అభినందనీయమన్నారు. గతము లో వేల సంఖ్య లో వచ్చే భక్తులు నేడు లక్షల్లోకి చేరిందని అందుకు తగ్గట్లుగానే. ఉత్సవాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు.

**ఏకాదశి కి పోటెత్తిన భక్తులు** ఇదిలా ఉండగా బుధవారం తొలి ఏకాదశి సందర్భంగా సింహగిరి భక్తులతో పోటెత్తి%ూ%ది...స్వామి దర్శనం కోసం బారీ గా భక్తులు తరలి వచ్చారు.. ఒడిస్సా దాసుడు బృందం ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సింహాద్రి నాథుడును వీరు వివిధ రకాల పుష్పములు, పండ్లు సమర్పించారు.. సింహాద్రి నాథుడు దర్శనం అనంతరం దాసుడు ఆశీస్సులు గంట్ల శ్రీను బాబు తీసుకున్నారు.అనంతరం చందనం అరగదీత కార్యక్రమం లో శ్రీనుబాబు పాల్గొన్నారు.. కొంత సేపు శ్రీ గంధం అరగతీశారు

# జిల్లాలో 18739 మందికి రైతులకు రుణమాఫీ.

**అదిలాబాద్ జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)**జిల్లాలోని వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు,సహాయ వ్యవసాయ సంచాలకులు,బ్యాంక్ అధికారులు ,సహకార శాఖ అధికారులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా రైతు రుణమాఫీ 2024 అమలు పై టెలి కాన్ఫరెన్స్ ద్వారా సూచనలు జారి చేశారు.జిల్లాలో లక్షలోపు పంట రుణాలు పొందిన 18739 మంది రైతులకు సంబంధించిన పంట రుణాలు మాఫీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఇట్టి కార్యక్రమాన్ని రైతులతో కలసి పండగ వాతావరణం లో మాఫీ పొందిన రైతులతో రైతువేదికలలో సంబరాలు జరుపుకోవాలని తెలిపారు.

# ముగిసిన మొహరం

## కొండపల్లిలో వీధుల వెంట సాగిన పీర్ల ఊరేగింపు



**ఇబ్రహీంపట్నం జూలై 17(వార్తా ప్రభ ప్రతినిధి):**-ఇమామ్ హుస్సేన్ కుటుంబ సభ్యుల త్యాగానికి ప్రతీక జరుపుకునే మొహరం పండుగ బుధవారం నాడు ముగిసింది. పది రోజులపాటు భక్తిశ్రద్ధలతో, పీర్ల పంజాల వద్ద నిప్పుల గుండాలు తొక్కి సంతాపదినాలు జరుపుకున్న ముస్లిం సోదరులు బుధవారం నాడు ఊరేగింపుగా షాబుఖారి దర్గా వద్ద ఉన్న కర్బలా భావి వద్దకు చేరుకోవడంతో మొహరం పండుగ ముగుస్తుంది.కొండపల్లి పురవీధుల వెంట జరిగిన పీర్ల ఊరేగింపు లో కొండపల్లిలోని ఉన్న అన్ని పీర్ల పంజాల వద్ద నుండి పీర్లు ఒకటిగా ఏకమై ఊరేగింపులో పాల్గొన్నాయి. ఈ ఊరేగింపులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య పాల్గొన్నారు. పీర్లను చేతపట్టి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా కొండపల్లిలో పీర్ల ఊరేగింపులో అందరూ పాల్గొనడం ఎంతో శుభ పరిణామాయమని, త్యాగానికి ప్రతికగా జరుపుకునే మొహరం పండుగ ముగింపు సందర్భంగా భాగంగా ముస్లిం సోదరులు పీర్ల ఊరేగింపు తో మొహరం పండుగ ముగుస్తుందని..... తెలిపారు.ఈ సందర్భంగా హజరత్ సయ్యద్ షాబుఖారి బాబా లంగర్ ఖానాలో భారీ అన్న సమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు లంగర్ ఖానా నిర్వాహకులు అల్తాఫ్ బాబా.

# సెంటుపట్టా కింద సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించలేదు

- కుమారుడ్ని పొట్టనపెట్టుకున్న వారిని శిక్షించాలి
- మంత్రి నారా లోకేష్ ఎదుట బాధితుల ఆవేదన
- 17వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాల వెల్లువ



**అమరావతి , జులై 17 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గత ప్రభుత్వంలో తాము ఎదుర్కొన్న సమస్యలు, పడుతున్న బాధలకు పరిష్కారం లభించక ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడ్డారు. సమస్యలు విన్నవించుకునేందుకు వచ్చిన వారికి తాడేపల్లి ప్యాలస్ తలుపులు తెరుచుకోకపోవడంతో దిగాలుగా వెనుదిరిగారు. ప్రజా ప్రభుత్వం కొలువుదీరడంతో తమ సమస్యలకు, కష్టాలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసంతో మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు పెద్దఎత్తున తరలివస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో 17వ రోజు "ప్రజాదర్బార్" కు విన్నపాలు వెల్లువెత్తాయి. ప్రతి ఒక్కరి సమస్యను వింటున్న యువనేత పరిష్కారానికి కృషిచేస్తుండటంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో పరిష్కారం కాని సమస్యలకు "ప్రజాదర్బార్" ద్వారా భరోసా లభిస్తుండటంతో ఆనందంగా తిరిగి వెళ్తున్నారు. యువనేతకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

### సెంటు పట్టా కింద సేకరించిన భూమికి నష్టపరిహారం చెల్లించలేదు

గత ప్రభుత్వంలో సెంటుపట్టా కింద సేకరించిన తమ అసైన్డ్ భూములకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని, పరిహారం ఇప్పించి ఆదుకోవాలని ఏలూరు జిల్లా శనివారపుపేటకు చెందిన రైతులు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి పరిహారం వచ్చినప్పటికీ మాజీ మంత్రి ఆళ్ల నాని అండతో సిబ్బంది అన్యాయం చేశారని యువనేత ఎదుట వాపోయారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ మిని గురుకులాల్లో పనిచేస్తున్న పనిచేస్తున్న బోధన, బోధనేతర ఉద్యోగులకు టైం స్కేల్ వర్తింపజేయాలని సిబ్బంది విజ్ఞప్తి చేశారు. ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పోరేషన్ లో పనిచేస్తున్న ఐటీ మేనేజర్లు, వర్క్ ఇన్ స్పెక్టర్లు, ఏఈలు, డీఈవోవోలు, ఆఫీసు సబార్డినేట్స్ కు కాంట్రాక్ట్ పద్ధతి వర్తింపజేయాలని సిబ్బంది కోరారు. గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ గా పనిచేస్తున్న తమకు విపరీతమైన పనిభారం పెరిగి ఇబ్బందులు పడుతున్నామని, తగిన న్యాయం చేయాలని సెక్రటేరియట్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. గిరిజన ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న ఎంటీబీ, ఎమ్ఎల్ ఈలకు ఉద్యోగ భద్రత, కనీసం వేతనం కల్పించాలని ఆదివాసీ మాతృభాష ఉపాధ్యాయ సంఘం విజ్ఞప్తి చేసింది. పరిశీలించి ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి భరోసా ఇచ్చారు.

**ప్రేమ వివాహం చేసుకున్న కుమారుడిని హతమార్చారు** ప్రేమ వివాహం చేసుకున్న తమ కుమారుడిని గత ప్రభుత్వ హయాంలో వైసిపి నాయకుల అండతో యువతి కుటుంబం కిరాతకంగా హతమార్చారని, తగిన న్యాయం చేయాలని మంగళగిరి మండలం నవులూరికి చెందిన సత్తెనపల్లి రామాంజనేయులు మంత్రి లోకేష్ ను కలిసి కన్నీటిపర్యంతమయ్యారు. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో డ్యూటీ డాక్టర్ గా పనిచేస్తున్న తన కుమారుడు సత్తెనపల్లి సీతారామాంజనేయులు, పాకనాటి స్వాతి ప్రేమ వివాహం చేసుకున్నారు. అది ఇష్టం లేని యువతి తండ్రి పాకనాటి శ్రీనివాసరెడ్డి, వారి కుటుంబ సభ్యుల సాయంతో కిరాతకంగా హత్య చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ తగిన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్యను విన్న మంత్రి లోకేష్.. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని భోరోసా ఇచ్చారు.

**తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలి** మంగళగిరి పట్టణం ఇప్పటం రోడ్డులోని గల్లా జయదేవ్ కాలనీ వాసులు మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలు విన్నవించారు. కాలనీలో 80 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, తాగునీరు సక్రమంగా అందడం లేదని, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడంతో పాటు అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్ల నిర్మాణం పూర్తిచేయాలని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్.. ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యువనేత భరోసాతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఎలాంటి ఆధారం లేని తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని చినకాకానికి చెందిన ఎస్.పద్మజ కోరారు. అంధుడినైన తనకు దివ్యాంగ పెన్షన్ మంజూరు చేయాలని మంగళగిరి రత్నాలచెరువుకు చెందిన కె.వెంకట్రావు విజ్ఞప్తి చేశారు. నూతన పెన్షన్లు మంజూరుతో పాటు గత ప్రభుత్వం తొలగించిన రేషన్ కార్డులు, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ పెన్షన్లు పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని యువనేత భరోసా ఇచ్చారు.

# రైతు ఆదాయం పెంపుకు కృషి

● ప్రకృతివ్యవసాయాన్నిప్రోత్సహిస్తాం ● సాంకేతిక పరిజ్ఞానం సాయంతో దిగుబడి పెంపకు చర్యలు ● కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను రైతు కు చేరువ చేస్తాం ● భూసారం పెంపుకు ప్రాధాన్యత ● నాపై నమ్మకం ఉంచిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెం నాయుడు అధికారులకు ధన్యవాదాలు ● కమీషనర్ ఎస్.ఢిల్లీరావు





**అమరావతి,జూలై 17 (వార్తాప్రభ) :** శతాబ్దాల కాలం నుంచి అన్నపూర్ణగా పేరుగాంచిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల ఆదాయం పెంపే లక్ష్యమని నూతనంగా వ్యవసాయ శాఖ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఎస్. డిల్లీరావు అన్నారు. మంగళగిరిలోని వ్యవసాయ శాఖ ప్రధాన కార్యాలయంలో వేద పండితుల పూర్ణకుంభ స్వాగతంతో కార్యాలయంలోకి కార్యాలయ ఉద్యోగులు ఆహ్వానించారు. అనంతరం కార్యాలయంలో విధులకు సంబంధించిన దస్త్రంపై సంతకం చేసి భాద్యతలు స్వీకరించిన అనంతరం మీడియా ప్రతినిధుల తో మాట్లాడుతూ రైతు ప్రయోజనాల కోసం వ్యవసాయ శాఖ తీసుకోనున్న చర్యలను వివరించారు. విస్తరిస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడానికి ఉన్న అవకాశాలను పరిశీలించి ఎక్కడెక్కడ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించే పరిస్థితులు ఉన్నాయో లాభ నష్టాలను బేరీజు వేసుకొని రైతులకు ప్రయోజనకరంగా ఉండేలా అమలు చేస్తామన్నారు. ముఖ్యంగా పెట్టుబడి వ్యయం తగ్గించేందుకు సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పెంచేందుకు అవసరమైన కార్యాచరణను అమలు చేస్తామన్నారు. ఇటీవల ప్రకృతి వ్యవసాయంలో మన రాష్ట్రానికి లభించిన అంతర్జాతీయ పురస్కారం "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యుమానిటీ" స్ఫూర్తితో ప్రకృతి వ్యవసాయానికి మరింత ప్రోత్సాహం లభించేలా రైతులను సిద్ధం చేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో ప్రధానంగా రసాయనాల వినియోగం ద్వారా తగ్గుతున్న భూసారం వల్ల నష్టపోతున్న రైతులలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ కృషి చేస్తుందన్నారు. రైతులు పండిస్తున్న ప్రతి పంటకు గిట్టుబాటు ధర లభించేందుకు, రైతులు మరింత ఎక్కువ దిగుబడి సాధించేందుకు అవసరమైన చర్యలు కూడా చేపట్టనున్నట్లు వివరించారు. వ్యవసాయంలో మాస్టర్స్ డిగ్రీ చేసిన తనపై నమ్మకంతో వ్యవసాయ శాఖను అప్పగించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చన్నాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్ కుమార్ ప్రసాద్ లకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల ప్రయోజనం కోసం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని రైతు చెంతకు చేరేలా చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నాలుగు శాతంగా ఉన్న రాష్ట్ర వ్యవసాయ వృద్ధిరేటును కనీసం ఇంకొక్క శాతమైనా పెరిగేందుకు తమ శాఖ సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేస్తారని చెప్పారు. నకిలీ ఎరువులు పురుగు మందులు విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపుతామని నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటాననితెలిపారు. క్రిమిసంహారక మందుల వినియోగంలో కూడా వ్యవసాయ శాఖ రైతులలో చైతన్యం పెంచేలా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న అధికారులకు శిక్షణ ఇస్తామన్నారు. అన్ని రంగాలపై ఎంతో అవగాహన ఉన్న ముఖ్యమంత్రి లక్ష్యాల మేరకు వ్యవసాయ శాఖను అన్నిరంగాల కంటే ముందు ఉండేలా అవసరమైన ప్రణాళికతో తమ శాఖ ఉద్యోగులతో కలిసి సమిష్టి బాధ్యతతో తన ప్రత్యేకత చాటుకుంటానని తెలిపారు. పుస్తకాల ద్వారా నేర్చుకున్న వ్యవసాయ విజ్ఞానాన్ని క్షేత్రస్థాయిలో అమలు చేసి రాష్ట్రంలోని రైతుల జీవితాలలో మరింత మార్పు తెచ్చేలా శాఖ పనితీరు ఉంటుందన్నారు. దేశానికి రైతే వెన్నె ముక అనే సూత్రానికి త్రికరణ శుద్ధిగా తాను నమ్ముతానన్నారు. అనంతరంచిర్రావూరు గ్రామానికి చెందిన పోకల పాములు, వీరిశెట్టి శివయ్య, శ్రీనివాసరావు, చిన్న వడ్లపూడి గ్రామానికి చెందిన గూడూరు గోపాలరావు, రాయంకుల వెంకటేశ్వరరావు, వలివేటి జగన్మోహన్ రావులను కమీషనర్ ఢిల్లీరావు సన్మానించారు. కార్యక్రమంలో శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఆర్ వి వి స్వర్ణ జయలక్ష్మి, రాష్ట్ర వ్యవసాయ విస్తరణ మరియు శిక్షణ కేంద్రం డైరెక్టర్ బి. ప్రసాద్, ఆత్మ డైరెక్టర్ వివి విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ వి. శ్రీధర్, సూపరింటెండింగ్ ఇంజనీర్ జి. బాలసుబ్రమణ్యం, జె. జగ్గారావు , జిల్లా వ్యవసాయ అధికారులు ఎస్. నాగమణెమ్మ వెంకటేశ్వర్లు విజయ భారతి బాల భాస్కర్ ఎఓఎ సంఘం కార్యదర్శి ప్రవీణ్ పలువురు అధికారులు సిబ్బంది కమీషనర్ ఢిల్లీరావు కు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు రోడ్డు భద్రతపై న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

● 2వ అదనపు న్యాయమూర్తి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ అధ్యక్షులు వి. నరేష్ వెల్లడి



**అమలాపురం,జూలై 17 (వార్తాప్రభ) :** అమరావతి హైకోర్టు,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధారణ, చేయా లని, కారులో ప్రయాణించేవారు సీటు బెల్టు వాడాలని 2వ అదనపు న్యాయమూర్తి వి.నరేష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2021 సంవత్సరం కేంద్ర మోటార్ వాహనాల చట్టం 167 A ప్రకారం రహదారి భద్రతపై ఎలక్ట్రానిక్ పర్యవేక్షణ ఉండాలన్నారు.న్యాయసేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీ గురువారం ఉదయం 8.30 గంటల కు రక్షిత శిరస్త్రాణాలను (హెల్మెట్లు) ఉపయోగించని కారణంగా కలిగే దుష్ప్రభావాల గురించి హైలైట్ చేయడానికి ర్యాలీ ప్రచారం నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. అమలాపురం కోర్టు ప్రాంగణంలో నుండి గడియారపు స్తంభం సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరుగు తుందన్నారు.కావున న్యాయ ధికారులు,అన్ని న్యాయస్థానాల సిబ్బంది ది,న్యాయవాదులు, లాయర్లు,పోలీసు అధికారులు, పారా లీగల్ వాలంటీర్లు, విద్యార్థులు,ప్రభుత్వ అధికారులు,సామాన్య ప్రజలందరూ ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

## ఎంపీ విజయసాయి రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలి

● ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు డిమాండ్..

**ఎమ్మిగనూరు,జూలై 17 (వార్తాప్రభ) :** మహా న్యూస్ ఎండీ వంశిక్రిష్ణ ను అలాగే జర్నలిస్టుల ను ఎంపీ విజయసాయిరెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి తన పరిధిని దాటి ప్రజాస్వామ్యం లో ఫోర్త్ ఎస్టేట్ గా ఉన్న జర్నలిస్టుల పై చేసిన వ్యాఖ్యలు సహించేది లేదని ఎమ్మిగనూరు ఏపీజేఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు.కేఎండీ ఫరూక్.కార్యదర్శి దాస్.జిల్లా ఉపాధ్యక్షులు.రఘునాథ్. డివిజన్ కార్యదర్శి నర్సప్ప.గౌరవ అధ్యక్షులు.గిప్సన్. ఉపాధ్యక్షులు.జీలాన్.గౌస్. రవి ప్రసాద్. కోశాధికారి రహిమాన్. న్యాయ సలహాదారులు శ్రీనివాసులు. జాయింట్ సెక్రెటరీ మార్కెట్ నాగరాజు.శంకర్ లు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు మాట్లాడుతూ .తాను తప్పు చేస్తే చట్టపరిదిలో న్యాయం నిరూపించుకోవాలని.మీడియా పై ఇష్టారాజ్యంగా మాట్లాడితే జర్నలిస్ట్ సమాజం ఉరుకోదని తెలిపారు. వక ఉన్నతమైన పదవిలో ఉంటూ మీడియా ప్రతినిధులపై అనుచితంగా మాట్లాడటం.మహా న్యూస్ మీడియా సంస్థ అధినేత మారేళ్ల వంశీ కృష్ణ పై చేసిన వ్యాఖ్యలు వెనక్కు తీసుకొని క్షమాపణలు చెప్పాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ ఫోరమ్ నాయకులు హెచ్చరించారు.

## కట్లేరు బ్రిడ్జి కష్టాలు కడతీర్చేందుకు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీకారం



**విస్సన్నపేట,జూలై 17 (వార్తాప్రభ) :** గంపలగూడెం వినగడప కట్లేరు బ్రిడ్జి కష్టాలను కడతీర్చేందుకు ఆపద్బాంధవుడు వలె కొలికిపూడి శ్రీనివాసరావు ఎమ్మెల్యే రూపంలో తిరువూరు నియోజకవర్గ రారాజుగా సాక్షాత్కరించినట్లు సర్వత్రా అనుకుంటున్నారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకోలేదని మనసున్న నాయకుడు ఏకాదశి పర్వదినాన సుదీర్ఘకాలంగా పరిసర ప్రాంత వాసులు పడుతున్న ఇబ్బందులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు తిరువూరు శాసనసభ్యులు తొలి అడుగు వేయటం పండుగ వాతావరణను సంతరించుకుంది. హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం జరిగే వరకు ట్రాఫిక్ ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు ఆదేశాలు ఇవ్వటంతో పాటు యుద్ధ నిర్మాణాలకు ప్రాతిపదిక అంచనాలు వేయవలసిందిగా అధికారులను ఆదేశించడం పట్ల అతి త్వరలో తమ కష్టాలు తీరనున్నాయని ఆనందంతో తెలంగాణ ఆంధ్ర సరిహద్దు రాకపోకలకు శాశ్వత పరిష్కారం దొరకనుండటంతో తొలి పండుగగా సంబరాలు చేసుకుంటున్నారు.

## శ్రీ కామాక్షి జ్యూయలర్స్ ప్రారంభం



**అమలాపురం, జూలై 17 (వార్తాప్రభ) :** అమలాపురం పట్టణం, దేవాంగుల వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ కామాక్షి జ్యూయలర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి,షాపు యాజమాన్యం వీర్ని శేషుబాబు, మోహన్ వెంకట సత్యసాయిలకు రాష్ట్ర తెదేపా కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి నల్లా స్వామి,పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ,మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, టిఎన్ టి యు సి అధ్యక్షులు వలవల శివరావు,పట్టణ తెలుగు యువత మాజీ అధ్యక్షులు రేకపల్లి వరప్రసాద్,భాస్కర్ల రామకృష్ణ, పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, శెట్టిబత్తుల దిన్నాబాబు,మానేపల్లి ప్రకాష్, ఆవుపాటి గోపాల్, అనుపోజు శ్రీనివాస్,కొప్పుల బాబి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యుడు విజయ సాయి రెడ్డికి హెచ్చరికలు చేసిన దేవాదాయ శాఖ సిబ్బంది



**విజయవాడ(గాంధీ నగర్),జూలై 17 (వార్తాప్రభ) :** ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది సంక్షేమ సంఘం విజయవాడ వారి ఆధ్వర్యంలో విజయవాడ గాంధీ నగర్ స్థానిక ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కోగంటి రవికుమార్, మాట్లాడు తూ మా శాఖ అధికారిణి పై వచ్చిన ఫిర్యాదు మూడు రోజులుగా వివాదా స్పదంగా మారిం ది. విజయసాయి రెడ్డి మా దేవాదాయ శాఖ కమిషనర్ ను నోటికొచ్చి నట్లు మాట్లాడుతున్నారు. మీడియా సంస్థల ప్రతి నిధులను కూడా ఇష్ట మొచ్చినట్లు తూలనాడు తున్నారు. ఫిర్యాదు చేసింది అధికారిణి భర్త మదన్ మోహన్, ఆయన ఫిర్యాదుపై దేవాదాయ శాఖ కమిషనర్ ను దుర్భాషలాడుతున్నారని అన్నారు. విజయసాయి రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం మీ ఎమర్జె న్సీ పాలన ఐపోయింది, గతంలో మీరు మా అధికారులను తీవ్రంగా వేధించారు. విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణలు చెప్పాలి. మా అధికారులను హెూదా తగ్గించి మీ పాలన లో ఎలా అవమానించారో మేము మర్చిపోలేదని, తక్షణమే క్షమాపణలు చెప్పాలి, లేదంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, మీ పాలన ఐపోయింది, మీ హెూదకు తగ్గట్టుగా వ్యవహరిం చండని, మా కమిషనర్, ఆయనకు సంబంధం లేదని చెప్పినా ఆయనపై అనుచిత వ్యాఖ్యలు సరికాదని అన్నారు. కమిషనర్ అజాతశత్రువు అని, హిందిస్థాయి ఉద్యోగస్తులను కూడా కూడా గౌరవించి చిన్న స్థాయి ఉద్యోగస్తులను కూడా గౌరవిస్తారని, వారి సమస్యలు ఏమైనా ఉన్న పరిష్కరిస్తారు. మీ రాక్షస రాజ్యం పోయిందని, ప్రజాస్వామ్యం వచ్చింది. రాజ్యసభ సభ్యులై ఉండి ఇలాంటి భాష మాట్లాడ దం సరికాదు, మీరు పత్రికా ముఖంగా క్షమా పణలు చెప్పాలని, చెప్పక పోతే మేమందరము జేఏసీగా ఏర్పడి తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని, మదన్ మోహన్ (శాంతి భర్త) మా కమిషనర్ ను కలవడం మీరు చూశారా, నిజాయి తీపరుడు, సౌమ్యుడు అయినా మా కమిషనర్ మీద అలా మాట్లాడడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కే ఎస్ వి. రాజ గోపాల్, టెంపుల్ ఉద్యోగి, నాగాయలంక కృష్ణాజిల్లా . బిఎస్ఎన్.నాయుడు, ఎండోమెంట్ లీగల్ అడ్వైజర్ హైకోర్టు అడ్వకేట్, విజయవాడ .డి. సుందర్ రావు, ఎంకమ్మ అమ్మవారి గుడి ఎంప్లాయ్, ఎల్. రాఘవేంద్ర రావు, నాగాయలంక తదితరులు పాల్గొన్నారు.

## మోడరన్ పెంటాథలాన్ ఛాంపియన్ షిప్ లో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన కాకినాడ జిల్లా క్రీడాకారులు



**కాకినాడ,జూలై 17 (వార్తాప్రభ) :** కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానంలో జరిగిన 8వ రాష్ట్ర స్థాయి మోడరన్ పెంటాథలాన్ ట్రయాథలాన్ , బయాథలాన్ ఛాంపియన్ షిప్- 2024 పోటీలలో భాగంగా 2వ రోజు బయాథిల్ క్రీడలను నిర్వహించి అనంతరం రెండు విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణ అధ్యక్షతన ముఖ్య అతిధుల చేతుల మీదుగా పతకాలను, సర్టిఫికెట్స్ అందజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు,విశిష్ట అతిథిగా డి ఎస్ డి ఓ బి.శ్రీనివాస కుమార్ ,గౌరవ అతిథిగా అలయన్స్ క్లబ్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అల్లె వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. చప్పిడి మాట్లాడుతూ గెలిచిన క్రీడాకారులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే క్రీడల్లో పాల్గొని మెడల్స్ సాధించలేదని నిరాశ చెందవద్దని క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళినప్పుడు విజయం వరిస్తుందని అన్నారు.అలాగే ఈ క్రీడలు నిర్వహించడానికి సహకరించిన డిఎస్ఎ చీఫ్ కోచ్ శ్రీనివాస కుమార్ కి అభినందనలు తెలిపారు. డి.ఎస్.డి.ఓ శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ మోడరన్ పెంటాథలాన్ చాలా కష్టతరమైన ఆట అని ఇందులో పాల్గొన్న క్రీడాకారులు అందరు ఎంతో దృఢంగా ఉండాలని ఇప్పుడిప్పుడే ఈ క్రీడకు ప్రాముఖ్యం బాగా పెరుగుతుందని రాష్ట్ర అధ్యక్షులు డా.చప్పిడి వెంకటేశ్వరరావు గ్రామ స్థాయిలో ఈ క్రీడలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని గత ఏడాది కంటే ఈ సంవత్సరం క్రీడాకారులు ఎక్కువగా పాల్గొన్నారని అన్నారు. ఈ క్రీడల్లో కాకినాడ జిల్లా క్రీడాకారులు అన్ని విభాగాల్లోనూ 25 మెడల్స్ సాధించి జిల్లాకు మొదటి స్థానం,ద్వితీయ స్థానంలో విశాఖపట్నం జిల్లా 3వ స్థానంలో గుంటూరు జిల్లాలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ బి.వి.వి.ఎస్.వి ప్రసాద్,డీఎస్ఎ కోచ్ అప్పల నాయుడు అసోసియేషన్ కార్యవర్గం సభ్యులు జగన్,శ్రీహరి,ఈవెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వనుం ఉపేంద్రనాథ్,స్వాతి హెల్పింగ్ హాండ్స్ అధ్యక్షులు పెంకే గోవిందరాజు,డి.సి.ఎస్ .కిరణ్ కుమార్, దుర్గా సముద్ర, లక్ష్మీ నాగేంద్ర,గాలి రవి కృష్ణ, ఎం.గణేష్,చంద్రశేఖర్,కరుణ,డి సి టి డా.కృష్ణ ప్రసాద్,సూర్య పాల్, రాయపు రెడ్డి బాబి,పెంకే శివ,డి.ప్రసన్నకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## డాక్టర్ విశ్వామిత్ర షూటింగ్ ప్రారంభం



**మైలవరం,జూలై 17 (వార్తాప్రభ) :** శివసాయి బాలాజీ మూవీ మేకర్స్ పతాకంపై శివరామ్ హీరోగా సౌమ్య, వీరంకి వెంకటనరసింహారావు, రామకృష్ణ,పోలుదాసు రంగనాయకులు, బాల లచందర్ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం డాక్టర్ విశ్వామిత్ర. ఎన్టీఆర్ జిల్లా, మైలవరం మండలం చంద్రగూడెం గ్రామ శివారు బొర్రగూడెంలోని శ్రీ లక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్య దేవస్థానంలో బుధవారం షూటింగ్ ప్రారంభమైంది. జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ్మోహనరావు (గాంధీ) సినిమా కి క్లాప్ కొట్టారు.డైరెక్టర్ సాయి వెంకట్, కో డైరెక్టర్లు బాలచందర్, భార్గవ్ ముహూర్తం షాట్ కు దర్శకత్వం వహించారు.ఈ సందర్భంగా అక్కల గాంధీ మాట్లాడుతూ శివరామ్ హీరోగా నిర్మితమవుతున్న 'డాక్టర్ విశ్వామిత్ర' చిత్రం షూటింగ్ విజయవంతంగా పూర్తి చేసుకోవాలని ఆకాంక్షించారు.నటనలో అపారమైన అనుభవం ఉన్న శివరామ్ ద్వారా ఈ ప్రాంతానికి చెందిన నటీనటు లంతా ఈ సినిమాలో నటిస్తుండటం ఎంతో సంతోషకరమన్నారు.డాక్టర్ విశ్వామిత్ర సినిమా ఖచ్చితంగా హిట్ మూవీగా నిలుస్తుందనే నమ్మకం తనకు ఇప్పుడే కల్గిందన్నారు.జనసేన ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్,జనసేన పార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య తదితరులు సినిమా ప్రారంభహెూత్సవ కార్యక్రమంలో పాల్గన్నారు.ఎడిటర్ షణ్ముక్ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేశారు. బిగ్‌బ్యాంగ్ శ్రీనివాస్ సహకారాన్ని అందించారు.ఈ కార్యక్రమానికి సినిమాలో నటిస్తున్న ఆర్టిస్టులు, జనసేన నాయకులు, పురప్రముఖులు, సినీ అభిమానులు పెద్దఎత్తున హాజరయ్యారు.

## జూలై 18న శ్రీవారి ఆర్జితసేవా టికెట్ల కోటా విడుదల

**తిరుమల,జూలై 17 (వార్తాప్రభ) :** తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్లకు సంబంధించిన అక్టోబరు నెల కోటాను జూలై 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం జూలై 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. ఈ టికెట్లు పొందిన వారు జూలై 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి లక్కీడిప్‌లో టికెట్లు మంజూరవుతాయి. కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్లను జూలై 22వ తేదీ ఉదయం 10 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**జూలై 22న వర్చువల్ సేవల కోటా విడుదల..** వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన అక్టోబరు నెల కోటాను జూలై 22న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**జూలై 23న అంగప్రదక్షిణం టోకెన్లు..** అక్టోబరు నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను జూలై 23న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**శ్రీవాణి టికెట్ల ఆన్ లైన్ కోటా..** శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన అక్టోబరు నెల ఆన్ లైన్ కోటాను జూలై 23వ తేదీ ఉదయం 11 గంటలకు టీటీడీ విడుదల చేయనుంది.

**వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా..** వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా అక్టోబరు నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను జూలై 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**జూలై 24న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదల..** అక్టోబరు నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను జూలై 24న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

**తిరుమల, తిరుపతిలలో గదుల కోటా విడుదల..** తిరుమల, తిరుపతిలలో అక్టోబరు నెల గదుల కోటాను జూలై 24న మధ్యాహ్నం 3 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

**జూలై 27న శ్రీవారి సేవ కోటా విడుదల..** జూలై 27న తిరుమల - తిరుపతి శ్రీవారి సేవ కోటా ఉదయం 11 గంటలకు, నవనీత సేవ మధ్యాహ్నం 12 గంటలకు, పరకామణి సేవ మధ్యాహ్నం 1 గంటకు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నారు. అక్టోబర్ 4 నుండి 12వ తేదీ వరకు శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు జరగనున్న నేపథ్యంలో అక్టోబర్ 4 నుండి 10వ తేదీ వంకు సుప్రభాత సేవ మినహా, మిగిలిన అన్ని ఆర్జిత సేవలు రద్దు చేశారు.

**అక్టోబర్ 11, 12వ తేదీల్లో సుప్రభాత సేవతో పాటు అన్ని ఆర్జిత సేవలు రద్దు..** అక్టోబర్ 3 నుండి 13వ తేదీ వరకు అంగప్రదక్షిణ, వంర్చువల్ సేవా దర్శనం టికెట్లు రద్దు చేయబడింది. కావున భక్తులు ఈ విషయాన్ని గమనించి టికెట్లు బుక్ చేసుకోవాలని టీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలని కోరడమైనది.

## సాయి బాబా గురుపౌర్ణమి సందర్భంగా భక్తులకు ఆహ్వానం



**కృత్తివెన్ను,జూలై 17 (వార్తాప్రభ) :** శ్రీ షిరిడి సాయిబాబా వారి గురు పౌర్ణమి మహెూత్సవం సందర్భంగా కృత్తివెన్ను మండలం కొమాళ్ళ పూడి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ వలవల సత్యనారాయణ ఆధ్వర్యంలో సాయిబాబా ఆలయ భక్త కమిటీ వారు మండల ప్రజానీకాన్ని భక్తితో ఆహ్వానించుచున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో జూలై నెల 21 మరియు 22 తేదీలలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించబడతాయని మాజీ ఎంపీపీ వలవల సత్య నారాయణ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి తీర్థప్రసా దాలు స్వీకరించాల్సిందిగా మండలంలో గల చుట్టుప్రక్కల గ్రామాల్లోని భక్తులను ప్రేమతో ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు.

## అగ్రవర్ణాల దాడులకు నేటికీ 39 ఏళ్లు



**విస్సన్నపేట,జూలై 17 (వార్తాప్రభ) :** అగ్రవర్ణాల దాడులకు నేటి 39 ఏళ్ళని జై భీమ్ క్షేత్ర అధ్యక్షులు రావణబ్రహ్మ ఆ ఘటనపై నిరసన వ్యక్తం చేశారు. దళితులపై అమానుషంగా అతి కిరాతకంగా కారంచేడు లో ఊచకోత కోయటం దళిత వివక్షే అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత మేధావులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి



**అమలాపురం,జూలై 17 (వార్తాప్రభ) :** ఏకలవ్య జయంతి వేడుకలు కోనసీమ జిల్లా అమలాపురం పట్నం 27వ వార్డులోని బుధవారం ఏకలవ్య విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించుకున్నారు. ఏపీ ఏరుకుల సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్దెల రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్ల పవన్ కుమార్ హాజరై కేక్ కట్ చేసి. ఏకలవ్య చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల,కోయ,లంబాడా కులాల హక్కుల కోసం పోరాడిన వ్యక్తులలో మహెూన్నతమైన వారిని అన్నారు.ఈ కార్యక్రమంలో బండి తేజస్విని,సేలం ఏడు కొండలు. సజ్జ సూరిబాబు. శిలం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా తొలి ఏకాదశి వేడుకలు





**గుడివాడ,జులై 17 (వార్తాప్రభ) :** తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు గుడివాడ పట్టణంలోని వైష్ణవ దేవాలయాల్లో అత్యంత వైభవంగా జరిగాయి. స్వామివారికి ప్రీతిపాత్రమైన బుధవారం రోజు తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు రావడంతో వేలాదిగా భక్తులు దేవాలయాలకు చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక జగన్నాథపురం లో వేంచేసి ఉన్న శ్రీ భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి విశేష అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేలాదిగా భక్తులు దేవాలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు దేవస్థానం షణ్ముఖ నటరాజన్ తెలియచేశారు. అలాగే వేద పండితులు వేదాంతం అప్పలాచారి పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొలి ఏకాదశి విశిష్టతను వేద పండితులు అప్పలాచారి వివరించారు.

**భక్తులందరికీ ఆనంద, ఆరోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..** నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేస్తున్న భక్తులందరికీ ఆ భగవంతుడు ఆనంద, ఆరోగ్య, ఐశ్వర్యాలను ప్రసాదించాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరుకున్నారు.. తెలుగు వారి మొదటి పండుగ తొలి ఏకాదశి అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. రుతుపవనాల ఆగమనం వేళ, ఆ మహా విష్ణువు అనుగ్రహంతో వర్షాలు బాగా కురిసి, పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. భూతల్లిని నమ్మి వ్యవసాయం చేస్తున్న రైతుల ఇంట సిరుల పంటలు పండాలని, ఆ మహావిష్ణువు ఆశీస్సులతో ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకుంటూ.. ప్రతి ఒక్కరికి తొలి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని కు మరో ఎదురుదెబ్బ..

- వెలుగులోకి వచ్చిన కొడాలి నాని మరో భూ కబ్జా.. గడ్డం గ్యాంగా భూకబ్జాల పై కోర్టును ఆశ్రయించిన బాధితులు..





**గుడివాడ,జులై 17 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత కొడాలి నానికి వరుస షాక్‌లు తగులుతున్నాయి. కూటమి ప్రభుత్వంలో తాజాగా కొడాలి నానికు మరో ఎదురు దెబ్బ తగిలింది. కొడాలి నాని మరో భూ కబ్జా వెలుగులోకి వచ్చింది. గడ్డం గ్యాంగ్ భూకబ్జాలపై బాధితులు కోర్టును ఆశ్రయించారు. తవ్విన కొద్దీ కొడాలి నాని గ్యాంగ్ అక్రమాలు బయటికి వస్తున్నాయి. కొడాలి నాని ప్రధాన అనుచరుడు కొల్లి విజయ్ బైపాస్ రోడ్డులో ఓ ఖరీదైన అక్షర పాఠశాల స్థలాన్ని బెదిరించి తక్కువ రేటుకు కాజేసిన సంఘటనలో కోర్టును పాత యజమాన్యం ఆశ్రయించింది. టీచర్స్ కాలనీలో సుమారు రూ. 8 కోట్ల విలువైన అక్షర పాఠశాల స్థలాన్ని అప్పడు మంత్రిగా ఉన్న కొడాలి నాని మద్దతుతో బెదిరించి కొల్లి విజయ్ స్వాధీనం చేసుకున్నారు. కూటమి ప్రభుత్వంలో కొడాలి నాని ఆయన అనుచరుల కబ్జాలో ఉన్న ఆస్తులను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హక్కుదారులకు అప్పగించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే చర్యలు చేపట్టడంతో అక్షర పాఠశాల పాత యజమాన్యం ఆ స్థలం కోసం ముందుకు వచ్చారు. తమ ఆస్తులను బెదిరించి కబ్జా చేశారని అక్షర స్కూల్ పాత యజమాన్యం కోర్టును ఆశ్రయించింది. పాఠశాల ఆస్తుల కబ్జాపై విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే శరత్ టాకీస్‌ను కొడాలి నాని ఆక్రమించుకోగా దానిని ఎమ్మెల్యే రాము అండతో యాజమాన్యం స్వాదీనం చేసుకున్నారు. బైపాస్ రోడ్డు లో విద్యావికాస్ వద్ద 7.66 ఎకరాల చైతన్య హౌసింగ్ కాలనీ స్థలాన్ని ఆక్రమించుకోగా గెలిచిన 24 గంటల్లో అసలు ఫ్లాట్ల యజమానులకు ఎమ్మెల్యే రాము అప్పగించారు. ఐదేళ్లుగా కొడాలి నాని గ్యాంగ్ ఆక్రమణలో ఉన్న ఆస్తులను అసలు హక్కుదారులకు అప్పగించడంలో ఎమ్మెల్యే రాము చేస్తున్న కృషిని ముక్తకంఠంతో గుడివాడ ప్రజానీకం అభినందిస్తున్నారు. కొడాలి నాని ఆయన గ్యాంగ్ చేసిన భూ కబ్జాలు, సెటిల్మెంట్లు తవ్వే కొద్ది వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే కొడాలి నాని మీద ఒకట్రెండు కేసులు నమోదయ్యాయి. నానిపై గుడివాడ-02 టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. తన తల్లి మరణానికి కారణమయ్యారంటూ గుడివాడ ఆటోనగర్ వాసి దుగ్గిరాల ప్రభాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏపీ బేవరేజెస్ మాజీ ఎండి వాసుదేవ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని, గత కృష్ణా జిల్లా జేసీ ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ మాధవి లతా రెడ్డిలపై కేసు నమోదైంది ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కొడాలి నాని సహా మిగిలిన వారిపై 448, 427, 506 ఆర్ అండ్ డబ్ల్యూ 34 ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు.

# గోపీచంద్ సినిమాలో ప్రభాస్





**వార్తాప్రభ సినిమా..**

యాక్షన్ హీరో గోపీ చంద్, కావ్య థాపర్ నటిస్తున్న లేటెస్ట్ సినిమా విశ్వం. విశ్వం, శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన తెలుగు యాక్షన్ ఎంటర్టైనర్ చిత్రం. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించిన ఈ చిత్రానికి కెవి గుహన్ సినిమాటోగ్రఫీ అందించారు. అమర్ రెడ్డి కుడుముల ఎడిటింగ్ లో ఈ చిత్రం రూపొందింది. ప్రభాస్ కు సంబంధించిన క్రేజీ న్యూస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. విశ్వం సినిమా 2024లో థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉంది.కాగా యాక్షన్ హీరో గోపీచంద్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ విశ్వం సినిమాలో చాలా ప్రత్యేకమైన విషయాలు ఉన్నాయన్న వార్తలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ చిత్రం గురించి ఓ క్రేజీ న్యూస్, అందులోనూ ప్రభాస్ కు సంబంధించిన న్యూస్ ఒకటి చక్కర్లు కొడుతుంది. గోపీచంద్ సినిమాలో ప్రభాస్ వాయిస్ ఓవర్ శ్రీ-ను వైట్ల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో గోపీచంద్ పాత్రను ప్రభాస్ తన వాయిస్ ఓవర్?తో పరిచయం చేస్తారని సమాచారం. ఈ సినిమాలో గోపీచంద్ పాత్ర గురించి కొన్ని చోట్ల వాయిస్ ఓవర్ వస్తుందని, అక్కడ వాయిస్ ఓవర్ ప్రభాస్ గొంతుతో ప్లాన్ చేశారని తెలుస్తుంది. ప్రభాస్ వాయిస్ ఓవర్ తో యాక్షన్ హీరో గోపీ చంద్ సినిమా అదిరిపోయేలా ఉంటుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రభాస్ వాయిస్ ఓవర్ వార్తలతో సినిమాకు హైప్ మరి ఇందులో నిజమెంతో తెలీదు. కానీ ప్రభాస్ వాయిస్ ఓవర్ ఇస్తే ఓ రేంజ్ లో ఉంటుందని డార్లింగ్ ఫ్యాన్స్ భావిస్తున్నారు. గోపీచంద్ ప్రభాస్ మంచి స్నేహితులు కావటంతో గోపీ చంద్ సినిమాకు ప్రభాస్ వాయిస్ ఇచ్చే అవకాశం ఎక్కువ ఉందని అంటున్నారు. ప్రభాస్ వాయిస్ ఓవర్ నేపథ్యంలో విశ్వం సినిమాకు సోషల్ మీడియాలో హైప్ క్రియేట్ అయ్యింది. విశ్వం సినిమాపై పెరుగుతున్న అంచనాలు ఇప్పటికే ప్రేక్షకుల్లో విశ్వంపై ఓ రేంజ్ అంచనా ఉంది. ఇక ప్రభాస్ వాయిస్ ఓవర్ తో అది మరింత పెరిగింది. ఏది ఏమైనా విశ్వం సినిమాకు డార్లింగ్ వాయిస్ ఓవర్ ఇస్తే నిజంగా అదొక అదనపు వాల్యూని సినిమాకు ఇస్తుందని చెప్పటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

# 'పుష్ప2' తర్వాత అల్లు అర్జున్ సినిమా ఖరారు



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం సుకుమార్ దర్శకత్వంలో పుష్ప2 చేస్తున్నారు. నేషనల్ క్రష్ రష్మిక కథానాయిక. మైత్రీ మూవీస్ పతాకంపై నవీన్ యెర్నేని, యలమంచిలి రవిశంకర్ రూ.400 కోట్ల బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ స్వరాలందిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమా ఆగస్టు 15వ తేదీన విడుదల కావాల్సి ఉంది. అయితే షూటింగ్ జరుపుకున్న కొన్ని సన్నివేశాలు సరిగా రాకపోవడంతోపాటు ఐటంసాంగ్ తీయడంలో ఆలస్యం కావడంతో డిసెంబరు ఆరోతేదీకి వాయిదా వేశారు. ఇప్పుడు వస్తే భారీ నష్టమే పవన్ కల్యాణ్ అభిమానులతో ఉన్న గొడవ కారణంగా ఈ పరిస్థితుల్లో సినిమా విడుదలచేస్తే భారీగా నష్టపోతామనే ఉద్దేశంతో డిసెంబరుకు వాయిదా వేసినట్లు ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. మెగా కుటుంబానికి, అల్లు అర్జున్ కు గొడవలు ఇలా జరుగుతూనే ఉంటాయి. పుష్ప2 తర్వాత ఏ సినిమా చేయాలా అనే ఉద్దేశంలో ఉన్న బన్నీ అట్లీతో చేయబోతున్నట్లు వార్తలు వచ్చాయి. దాదాపుగా ఈ సినిమా ఖాయమైంది. అయితే దర్శకుడు రూ.80 కోట్ల పారితోషికం అడగడంతో నిర్మాణ సంస్థ అసలు సినిమానే వద్దనుకుంది. దీంతో అట్లీ ఈ సినిమా కథను సల్మాన్ ఖాన్ కు చెప్పినట్లు ప్రచారం నడుస్తోంది. త్రివిక్రమ్ కు దూరంగా.. త్రివిక్రమ్ శ్రీనివాస్ తో చేస్తాడనుకున్నప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. గుంటూరు కారంతో సూపర్ ఫ్లాప్ కొట్టిన త్రివిక్రమ్ తో సినిమా చేయడానికి బన్నీ ఉత్సాహం చూపించడంలేదు. చివరకు జైలర్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చిన నెల్సన్ దిలీప్ కుమార్ చెప్పిన కథ అల్లు అర్జున్ కు బాగా నచ్చింది. యునివర్సల్ బ్యాక్ డ్రాప్ లో యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఈ సినిమా తెరకెక్కబోతోంది. బన్నీతో రేసుగుర్రం సినిమాను నిర్మించిన నల్లమలుపు శ్రీనివాస్(బుజ్జి) దీనికి నిర్మాతగా వ్యవహరించనున్నారు. దిలీప్ కుమార్ జైలర్ సినిమా తీయడానికి ముందు, తీసే సమయంలో, తీసిన తర్వాత కూడా పలుమార్లు బన్నీని కలిసి కథను చెప్పినప్పటికీ ఇప్పటికి ఓకే అవడంతో అల్లు అర్జున్ అభిమానులు కూడా హమ్మయ్య అనుకుంటున్నారు. ఈ సినిమా ఎప్పుడు ప్రారంభమయ్యేది త్వరలోనే తెలపబోతున్నారు.

# తెదేపా నేత చందన రంగారావు పై దాడి..

- మెరుగైన చికిత్స కోసం మచిలీపట్నం తరలింపు.



**మోపిదేవి, అవనిగడ్డ,జులై 17 (వార్తాప్రభ) :** మోపిదేవి మండలం కే కొత్త పాలెం గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ సభ్యులు, తెదేపా నేత చందన రంగారావు పై దాడి జరిగింది.స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైన ఈ ఘటనకు సంబంధించి సేకరించిన వివరాలిలావు న్నాయి. బుధవారం ఆయన అవనిగడ్డ లోని పార్టీ ఆఫీసు నుండి ద్విచక్ర వాహనం పై స్వగ్రామమైన మోపిదేవి మండలం కే కొత్త పాలెం వస్తుండగా అదే గ్రామానికి చెందిన వైకాపా సానుభూతిపరులు దారి కాచి దాడి చేశారు.ఈఘటనలో తెదేపా నేత రంగారావు తలకు రక్తం గాయమైంది.తీవ్రరక్తస్రావంతో ఉన్న రంగారావు ను హుటాహుటిన అవనిగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సమాచారం దావానలంలా వ్యాపించడంతో తెదేపా,జనసేన శ్రేణులు అధిక సంఖ్యలో ఆసుపత్రికి చేరుకున్నారు.చల్లపల్లి సిఐ సిహెచ్ నాగ ప్రసాద్ తమ సిబ్బందితో కలిసి ఆసుపత్రికి చేరుకుని బాధితుడిని వివరాలడిగి తెలుసుకున్నారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రాధమిక చికిత్స అనంతరం బాధితుడు రంగారావును 104లో మెరుగైన వైద్య చికిత్స కోసం మచిలీపట్నం తరలించారు.దాడికి పాల్పడిన వారిలో కొందరిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. పోలీసులు అప్రమత్తం కావడంతో ప్రస్తుతం గ్రామంలో పరిస్థితి అదుపులో ఉంది.ఘటనకు సంభందించిన వాస్తవాలు పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది.

# బాధితుడికి ప్రమాద బీమా పాలసీ చెక్ అందజేత

- జనసేన క్రియాశీలక సభ్యుడైన జంగా శివారెడ్డికి రూ.49,980 ల చెక్ అందజేసిన అక్కల గాంధీ




**మైలవరం,జులై 17 (వార్తాప్రభ) :** జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడైన జంగా శివారెడ్డికి క్రియాశీలక సభ్యత్వం ద్వారా ప్రమాద బీమా పాలసీ ప్రకారం మంజూరైన రూ. 49,980 ల విలువ కలిగిన చెక్కును స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఆ పార్టీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్, రాష్ట్రఅధికార ప్రతినిధి అక్కల రామ్మోహన్ రావు(గాంధీ)అందజేశారు. అనంతరం జనసేనపార్టీ ఉమ్మడి కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్,జనసేనపార్టీ మైలవరం మండల అధ్యక్షులు శీలం బ్రహ్మయ్య లతో కలిసి అక్కల గాంధీ మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మంచి సదుద్దేశంతో కార్యకర్తల క్షేమం కోసం ప్రవేశపెట్టిన క్రియాశీలక సభ్యత్వం ఎంతోమంది జన సైనికులను,వీర మహిళలను ఆదుకుంటుందని అన్నారు ఇటీవల ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం కోలుకున్న జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు శివారెడ్డికి బీమా పాలసీ చెక్ అందజేయడం జరిగిందన్నారు.అలాగే ఈనెల 18వ తేదీ నుంచి 28వ తేదీ వరకు క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగు తుందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మైలవరం టౌన్ అధ్యక్షులు గజరాజు శ్రీనివాసరావు,ఉపాధ్యక్షులు జి.వి. రవి తేజ,మండల నాయకులు కూసుమంచి కిరణ్ కుమార్,మల్లారపు దుర్గాప్రసాద్, చంద్రాల మురళీకృష్ణ,ఉయ్యూరు నాగరాజు,మైలవరం గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు చిట్టిబాబు,స్థానిక నాయకులు తోట మాధవరావు,వీర్ల పౌల్ రాజ్,జనసైనికులు నవీన్,నీలి రాంబాబు,సురేష్,డి.రజిని కుమార్, రవీంద్ర,శీలం వరబాబు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జంక్షన్ లో పెద్ద ఎత్తున మొహరం ఊరేగింపు



**హనుమాన్ జంక్షన్, జులై 17 (వార్తాప్రభ) :** మొహర్రం త్యాగానికి, స్ఫూర్తికి ప్రతీక అని, విశ్వాసం, నమ్మకం కోసం మహమ్మద్ ప్రవక్త మనవడు హజరత్ ఇమామ్ హుస్సేన్ చేసిన బలిదానాన్ని గుర్తు చేసుకోవటమే మొహరం ప్రత్యేకత అని గుర్తుగా ఈ దినము జరుపుకుంటారని కిల్లీ బాబా అన్నారు. కిల్లీ బాబా ఆధ్వర్యంలో బుదవారం సాయంత్రం హనుమాన్ జంక్షన్ లో పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబా భక్తులకు ఆశీర్వచనాలు అందించారు. గుర్రాలతో జెండాలతో కె యస్ టాకీస్ సమీపంలో బాబా ఇంటివద్ద ప్రారంభమైన ఊరేగింపు ఏలూరు రోడ్ అక్కడ నుండి మళ్లీ బాబా ఇంటి వంకు అత్యంత వైభవంగా సాగింది. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ రక్త తర్పణ చేయడం మనమానవజాతి త్యాగం ఎంతో గొప్పదని మంచితనం, త్యాగాన్ని గుర్తు చేసుకోవటమే ఈ మొహరం యొక్క ప్రత్యేకత అని అన్నారు. ఉదయం నుంచి బాబా ఇంటి వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తులు ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం మొహరం సందర్భంగా ఊరేగింపు నిర్వహించటం ఆనవాయితీగా వస్తోంది.

# బీహార్ లో "పెన్" జాతీయ సమావేశాలు



**హనుమాన్ జంక్షన్, జులై 17 (వార్తాప్రభ) :** "పెన్ " జర్నలిస్ట్స్ సంఘ జాతీయ సమావేశాలు బీహార్ స్టేట్ సాసారం లో రెండు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ న్యూస్ అమరావతి క్యాపిటల్ రీజియన్ ప్రెసిడెంట్ తాడి రంగారావు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆగష్టు 3,4 తేదీలలో భీహర్ రాష్ట్రం లోని రోహ్తాస్ జిల్లా సాసారం పట్టణంలో జరిగే "పెన్" అనుబంధ సంస్థ ఎన్ యూ జే (ఇండియా) న్యూ ఢిల్లీ సంఘ జాతీయ సమావేశాలకు విచ్చేయు సభ్యులు గురువారం లోపు సమచారం అందించాలన్నారు. సాసారం సభాస్థలికి నియరెస్ట్ విమానాశ్రయాలు గయ , పాట్నా, వారణాశి విమానాశ్రయాలు అందుబాటులో ఉంటాయన్నారు.

# మొహర్రం పండుగ కాదు.. దుఃఖ దినం





**గుడివాడ,జులై 17 (వార్తాప్రభ) :** మొహర్రం ఉల్ హరాం అని పిలువబడే ఈ ముహర్రం నెల ఇస్లామీయ క్యాలెండరు లోని మొదటి నెల. ఇస్లామియ నూతన సంవత్సరం. ముహర్రం నెల 10 రోజులు విషాద దినాలే గాని, ఎంత మాత్రం పర్వదినాలు కావు. మొహర్రం నెల 10 వ రోజును "యోమే ఆషురా" అంటారు. ముహమ్మద్ ప్రవక్త (స. అ) ప్రియ మనవడు హజరత్ సయ్యిదిన ఇమామ్ హుస్సేన్ ఇబనె అలీ (రజి.) కర్బలా యుద్ధం లో అమర వీరులైన రోజు.. ముహర్రం నెలను, షహీద్ (అమరవీరుల) నెలగా వర్ణిస్తూ, ఆషురా కార్బలా మైదానంలో మరణించిన వారి జ్ఞాపకార్థం దుఃఖ దినాలుగా గడుపుతారు. ఆషురా 10మరియు 11వ రోజు అంటే ముహర్రం 10వ రోజు 11వ రోజు ఎవరైతే ఉపవాసం వుంటారో వారి గురించి ముహమ్మద్ ప్రవక్త ఇలా తెలియజేసారు, గడచిన సంవత్సరం లో మనిషి ఎన్ని పాపాలు చేసాడో, ఉపవాసముండి, చేసిన పాపాలకు పశ్చాత్తాపం చెందుతారో, వారి పాపాలన్నీ ఆ అల్లాహ్ క్షమిస్తాడు. ముహర్రం నెలలో 9 మరియు 10వ రోజు ఉపవాసం ఉండండి, కుదరపోతే 10, 11వ రోజులలో ఉపవాసం వుండండని తెలిపారు.

**టిడ్కో కాలనీలో పీర్ల ఊరేగింపు :** గుడివాడ –టిడ్కో కాలనీలో కొలువుదీరిన పీర్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించారు. పీరు సాయిబులు పీర్లను పట్టుకొని ప్రధాన రహదారుల గుండా ఊరేగింపు నిర్వహించారు. రహదారి పొడవునా ప్రజలు భక్తిశ్రద్ధలతో పీర్లకు పూజలు చేశారు. ఊరేగింపు చూసేందుకు చుట్టుపక్క ప్రాంతాల వార్లు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేసి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముజవర్, సయ్యద్ ఆరీఫ్, నాజీమున్నిసా, ఖాసీం, అహమ్మద్ బేగ్, అబ్దుల్ అలీమ్, షేక్ నవాబ్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండ..
## అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



**గుడివాడ,జులై 17 (వార్తాప్రభ) :** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తెలిపారు. ముఖ్యంగా ప్రజలందరూ చైతన్యవంతులై ఐ లవ్ గుడివాడ.. ఐ లవ్ మై హోమ్ ఇది అందరి నినాదం కావాలని కోరుకుంటునన్నారు. సీజనల్ వ్యాధులపై ప్రజలను అప్రమత్తం చేస్తూ, డెంగ్యూ మహమ్మారి బారిన పడకుండా ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు. డెంగ్యూను తేలిగ్గా తీసుకోవద్దని వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే హాస్పిటల్ కు వెళ్లాలని సూచించారు. డెంగ్యూ వ్యాపించకుండా ఉండడానికి నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ రకాల చర్యలను ఇప్పటికే ప్రారంభించామన్నారు. ఈ క్రమంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించి అన్ని రకాల చర్యలు చేపట్టామనీ తెలిపారు. పరిసరాల పరిశుభ్రత మరియు వర్షపు నీరు నిలవకుండా శానిటేషన్ సిబ్బంది చేస్తున్న కృషిలో భాగంగా ప్రజలు కూడా భాగస్వామ్యులై తమ వంతు సహకారం అందించాలన్నారు. గుడివాడ, నియోజకవర్గంలోని గ్రామాలు శుభ్రంగా ఉండాలన్నదే నా ఆకాంక్షని తెలిపారు. ప్రజలందరూ కూడా చైతన్యవంతులై మన పరిసరాను పరిశుభ్రంగ ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇళ్ల పరిసరాల్లో చెత్త పడేయ వద్దని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేసారు. అలాగే కొత్తనీరు వచ్చిన దృష్ట్యా ప్రజలందరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచిస్తున్నని హెచ్చరించారు.

# చేనేత హస్తకళలను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి
## -మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి..



**గుడివాడ,జులై 17 (వార్తాప్రభ) :** చేనేత హస్తకళలను ప్రోత్సహించి వారిని ఆదుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక అర్యవైశ్య కళ్యాణ మండపంలో భావనాఋషి చేనేత హస్తకళా కార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా హ్యాండ్‌లూమ్, హ్యాండి క్రాఫ్ట్ ప్రదర్శన, అమ్మకాలను మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా, చేనేత హస్తకళాకారులు తయారు చేసిన అమ్మకాలు అతి తక్కువ ధరకు లభిస్తాయన్నారు. ఈ ప్రదర్శనలో పోచంపల్లి, నారాయణ్‌పేట, ఉప్పాడ, చీరాల, మంగళగిరి, కలంకారి, ఫ్యాన్సీ ఖాధీ, కాటన్ ప్రింటేడ్ బెంగాల్ సిల్క్ తదితర ప్రాంతాల నుండి వచ్చిన చేనేత కార్మికులు తయారు చేసిన వాటిని కోనుగోలు చేసి వారిని అదుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సింహాద్రి, సురేష్, నాయకులు లోయ నాని మరియు చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భక్త శ్రద్ధలతో ప్రారంభమైన 33వ వార్షిక గురుపౌర్ణమి మహోత్సవములు



**గుడివాడ,జులై 17 (వార్తాప్రభ) :** స్థానిక గీతాభవనము రోడ్ లోని శ్రీ రుక్మిణి సత్యభామా సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థాన ప్రాంగణములో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ఆధ్వర్యంలో 33వ వార్షిక గురుపౌర్ణమి మహోత్సవములు ప్రారంభమయ్యాయి. స్వస్తిశ్రీ చాంద్రమానేవ శుభకృత్ నామ సంవత్సర ఆషాడమాసం (శుద్ధ) ఏకాదశి బుధవారం అనగా ఈనెల 17వ తేదీ ఉదయం 5గంటల నుండి 21వ తేదీ ఆదివారం రాత్రి 10గం. వంకు పాంచాహ్నిక దీక్షతో వేదమంత్రాల పఠనముతో సన్నాయి, మేళతాళముల మధ్య ఆధ్యాత్మిక కార్యక్రమములు అత్యంత్య వైభవముగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఉదయం 5గంటలకు నగర సంకీర్తన జరిగినది. 9గంటలకు విఘ్నేశ్వరుని పూజ అటుపిమ్మట హోమము భజన కార్యక్రమం కనకదుర్గ మొత్తం బృందం చే ఆతర్వాత బాబా వారి పంచామృత పళ్ళ రసాలతో అభిషేకాలు అఖండ బాబా నామము జరుగుచున్నది. చివరగా భక్తులకు అన్న ప్రసాద్ వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ ద్వారకా సాయి సేవా సమితి ప్రెసిడెంట్ దండమూడి సీతారామస్వామి, వైస్ ప్రెసిడెంట్ మరీదు శ్రీనివాసరావు, సెక్రటరీ దుద్దుపూడి నారాయణమూర్తి, జాయింట్ సెక్రటరీ పండలనేని శివ పార్వతి, కోశాధికారి కనమర్లపూడి లక్ష్మి మరియు కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188